# నిజం చెప్పుతాం

Nijam Cheputtham

తెలుగు దినపత్రిక

సూర్యాపేట | గురువారం | 30-10-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:270 | పేజీలు: 4 | వెల: రూ.1/-





## భారత్ లో 'స్టార్‌లింక్' సేవలు

టెస్లా సీఈవో ఎలాన్ మస్క్‌కు చెందిన స్టార్‌లింక్ సంస్థ, భారత్‌లో తన శాటిలైట్ బ్రాడ్‌బ్యాండ్ సేవలను ప్రారంభించే దిశగా కీలక ముందడుగు వేసింది. దేశంలో వాణిజ్య కార్యకలాపాలు మొదలుపెట్టేందుకు అవసరమైన అనుమతుల ప్రక్రియలో భాగంగా, ముంబైలో అక్టోబర్ 30, 31 తేదీల్లో డెమో ప్రదర్శనలు నిర్వహించనుంది. భారత భద్రతా, సాంకేతిక.



# అన్నదాతకు గుండె కోత..!

- పంట చేతికొచ్చే దశలో వర్షార్పణం
- కోదాడ నియోజకవర్గం లో వేలాది ఎకరాల నీట మునక
- మరో రెండు రోజులు తుఫాను
- టే టే మరింత నష్టం
- నష్టపరిహారం చెల్లించాలని రైతన్నల వేడుకోలు

**కోదాడ,అక్టోబర్29(నిజం చెప్పుతాం)**

ముంతా తుఫానుతో ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షానికి కోదాడ నియోజకవర్గంలో పక్షం రోజుల్లో చేతికొచ్చే దశలో ఉన్న వరి పంట నీట మునిగింది.... దీంతో ఎకరాకు 20వేలకు పైగా పెట్టుబడి పెట్టి పంట ఇంటికొచ్చే తరుణంలో మాయదారి తుఫాను తో వరి పంట మునిగి రైతులుగోడున వి ల పిస్తున్నారు.. దీంతోపాటు బలంగా వీచిన గాలులతో అక్కడక్కడ చెట్లు నేలకో రిగాయి... లోతట్టు కాలనీలు కొన్ని జలమయమయ్యాయి... పంట నష్టం అంచనా వేసి పరిహారం చెల్లించాలని రైతులతోపాటు మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారుముంతా తుఫాను ప్రభావంతో కోదాడ నియోజకవర్గం లోని కోదాడ అనంతగిరి మునగాల నడిగూడెం మోతే చిలుకూరు మండలాల్లో వేలాది ఎకరాల పంట నీట మునిగింది..

# అధికారులు అప్రమత్తంగా ఉండాలి

## ధాన్యం, పత్తి కొనుగోలు కేంద్రాల్లోనూ తగిన ఏర్పాట్లు చేయాలి

- మొంథా తుఫాను ప్రభావం... అధికారులకు రేవంత్ రెడ్డి ఆదేశాలు
- రైతులకు నష్టం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచన
- ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులపై హైడ్రా, జీహెచ్ఎంసీ వెంటనే స్పందించాలన్న ముఖ్యమంత్రి
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**హైదరాబాద్,అక్టోబర్29,(నిజం చెప్పుతాం)**

మొంథా తుపాను తీవ్ర వాయుగుండంగా మారి రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. వాయుగుండం ప్రభావంపై ముఖ్యమంత్రి అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకుని, వారికి దిశానిర్దేశం చేశారువరి కోతల సమయం కావడంతో పాటు పలు చోట్ల కళ్లాల్లో ధాన్యం ఆరబోసిన నేపథ్యంలో రైతులకు ఎటువంటి నష్టం వాటిల్లకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ధాన్యం, పత్తి కొనుగోలు కేంద్రాల్లోనూ తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. ఉమ్మడి ఖమ్మం, ఉమ్మడి వరంగల్, ఉమ్మడి నల్గొండ జిల్లాల్లో మొంథా తుపాను ప్రభావం అధికంగా ఉండగా, హైదరాబాద్ సహా ఇతర జిల్లాల్లోనూ భారీ వర్షాలు కురుస్తుండడంతో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ జంక్షన్‌లో గోల్కొండ ఎక్స్‌ప్రెస్, గుండ్రాతిమడుగు స్టేషన్‌లో కోణార్క్ ఎక్స్‌ప్రెస్ నిలిచిపోవడంతో పలు రైళ్లను దక్షిణ మధ్య రైల్వే అధికారులు దారిమళ్లించిన నేపథ్యంలో ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని సూచించారు. తుపాను ప్రభావం అధికంగా ఉన్న జిల్లాల్లో ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు సమన్వయంతో పనిచేయాలని, జిల్లా కలెక్టర్లు ఆయా బృందాలకు తగిన మార్గదర్శకత్వం వహించాలని సూచించారు. వాగులు, వంకలు పొంగే ప్రమాదం ఉన్నందున జిల్లా అధికారులు అప్రమత్తంగా ఉండి, లోతట్టు ప్రాంతాల కుటుంబాలను సహాయక శిబిరాలకు తరలించాలన్నారు.




## హైదరాబాద్‌ను ముంచెత్తిన భారీ వర్షం

- మొంథా తుపాను ప్రభావంతో ఉదయం నుంచి కురుస్తున్న వాన
- రాష్ట్రవ్యాప్తంగా కుండపోత తప్పదని ఐఎండీ హెచ్చరిక
- తెలంగాణకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసిన వాతావరణ శాఖ

**హైదరాబాద్,అక్టోబర్29,(నిజం చెప్పుతాం)**

హైదరాబాద్ వాసులు ఈ ఉదయం భారీ వర్షంతో నిద్రలేచారు. నగరంలోని పలు ప్రాంతాల్లో తెల్లవారుజాము నుంచే కుండపోతగా వర్షం కురుస్తోంది. ఇదిలా ఉండగా, రానున్న గంటల్లో రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) హెచ్చరించింది. ఈ మేరకు తెలంగాణకు 'ఆరెంజ్ అలర్ట్' జారీ చేసింది.



## ఢిల్లీలో 'మేఘ మథనం' విఫలం

- ఢిల్లీలో కాలుష్య నివారణకు క్లౌడ్ సీడింగ్
- విమానాలతో సిల్వర్ అయోడైడ్ చల్లినా ఫలితం శూన్యం

**న్యూఢిల్లీ,అక్టోబర్29,(నిజం చెప్పుతాం)**

దేశ రాజధాని ఢిల్లీని పట్టిపీడిస్తున్న వాయు కాలుష్యానికి పరిష్కారంగా తలపెట్టిన కృత్రిమ వర్షం ప్రయోగం తొలి ప్రయత్నంలోనే విఫలమైంది. కాలుష్య తీవ్రతను తగ్గించేందుకు నిర్వహించిన క్లౌడ్ సీడింగ్ ప్రయోగం ఆశించిన ఫలితాన్ని ఇవ్వలేదు. విమానాల ద్వారా సిల్వర్ అయోడైడ్ ను మేఘాలపై చల్లినప్పటికీ ఒక్క వాన చుక్క కూడా నేల రాలలేదు.

## భారత్, ఆస్ట్రేలియా తొలి టీ20 మ్యాచ్ నిలిపివేత

- వర్షం కారణంగా ఆట నిలిచే సమయానికి భారత్ స్కోర్ 97-1
- దూకుడుగా ఆడుతున్న సూర్యకుమార్ యాదవ్, శుభమన్ గిల్

భారత్, ఆస్ట్రేలియా మధ్య కాన్‌బెర్రాలోని మనుకా ఓవల్ వేదికగా జరగాల్సిన తొలి టీ20 మ్యాచ్ వర్షం కారణంగా రద్దయింది. హోరాహోరీగా సాగుతుందనుకున్న ఈ మ్యాచ్‌కు వరుణుడు అడ్డంకిగా మారాడు. ఆట నిలిచిపోయే సమయానికి భారత జట్టు పటిష్ట స్థితిలో ఉండటంతో అభిమానులు తీవ్ర నిరాశకు గురయ్యారు. బుధవారం జరిగిన ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన ఆస్ట్రేలియా కెప్టెన్ మొదట ఫీల్డింగ్ ఎంచుకున్నాడు. దీంతో బ్యాటింగ్‌కు దిగిన టీమిండియాకు ఓపెనర్ అభిషేక్ శర్మ (14 బంతుల్లో 19) వేగవంతమైన ఆరంభాన్నిచ్చాడు.



## ట్రాన్స్‌ఫార్మర్ కనెక్షన్‌కు లంచం

- హైదరాబాద్‌లో రూ.6,000 లంచం తీసుకుంటుండగా లైన్ ఇన్‌స్పెక్టర్ అరెస్ట్
- కొత్త అపార్ట్‌మెంట్‌కు విద్యుత్ కనెక్షన్ కోసం లంచం డిమాండ్
- ఏసీబీకి చిక్కిన లైన్ ఇన్‌స్పెక్టర్



నగరంలో ఓ అవినీతి అధికారి... అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. కొత్త విద్యుత్ కనెక్షన్ మంజూరు చేసేందుకు రూ.6,000 లంచం తీసుకుంటుండగా విద్యుత్ శాఖ లైన్ ఇన్‌స్పెక్టర్‌ను ఏసీబీ అధికారులు బుధవారం అదుపులోకి తీసుకున్నారు.



## హెచ్చరికలు బేఖాతరు

- మొంథా తుపాను కారణంగా తెలంగాణలో భారీ వర్షాలు
- ఖమ్మం జిల్లాలో ఉప్పొంగిన నిమ్మవాగు
- స్థానికుల హెచ్చరికలు పట్టించుకోని డీసీఎం డ్రైవర్
- వరద ప్రవాహంలో వాహనంతో పాటు కొట్టుకుపోయిన వైనం

మొంథా తుపాను ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాలకు తెలంగాణలో విషాదం చోటుచేసుకుంది. ఖమ్మం జిల్లాలో ఉద్ధృతంగా ప్రవహిస్తున్న వాగును దాటేందుకు ప్రయత్నించి, ఓ డీసీఎం వ్యాను కొట్టుకుపోగా, డ్రైవర్ గల్లంతయ్యాడు. స్థానికులు వద్దని వారిస్తున్నా వినకుండా ముందుకు వెళ్లడమే ఈ ప్రమాదానికి కారణమైంది. ఈ ఘటన కొణిజర్ల మండలం, జనారం వంతెన సమీపంలోని నిమ్మవాగు వద్ద జరిగింది. తుపాను కారణంగా కురుస్తున్న వర్షాలతో నిమ్మవాగు ఉప్పొంగి వంతెన పైనుంచి ప్రమాదకరంగా ప్రవహిస్తోంది.

# లొంగిపోయిన 21 మంది మావోలు

- రెడ్ కార్పెట్ స్వాగతం పలికిన అధికారులు
- ఛత్తీస్‌గఢ్‌లో పోలీసుల ఎదుట 21 మంది మావోయిస్టుల లొంగుబాటు
- వీరిలో 13 మంది మహిళలు, 8 మంది పురుషులు
- ఏకే-47 సహా 18 అత్యాధునిక ఆయుధాలు అప్పగింత




**అక్టోబర్29,(నిజం చెప్పుతాం)**

ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టు వ్యతిరేక కార్యాచరణలో భద్రతా బలగాలకు భారీ విజయం లభించింది. ఉత్తర బస్తర్ ప్రాంతంలో బుధవారం 21 మంది మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోయారు. వీరిలో 13 మంది మహిళలు, 8 మంది పురుషులు ఉన్నారు. తమ వెంట తెచ్చిన ఏకే-47, ఇన్సాస్, ఎస్ఎల్ఆర్ వంటి 18 అత్యాధునిక ఆయుధాలను వారు పోలీసులకు అప్పగించారు. జంగిల్‌వార్ కాలేజీలో జరిగిన ఈ లొంగుబాటు కార్యక్రమాన్ని అధికారులు ప్రత్యేకంగా నిర్వహించారు. జనజీవన స్రవంతిలోకి వస్తున్న మావోయిస్టులకు రెడ్ కార్పెట్ పరిచి స్వాగతం పలికారు. పునరావాసం కల్పించి తిరిగి సమాజంలోకి ఆహ్వానించాలనే ప్రభుత్వ కొత్త వ్యూహానికి ఇది అద్దం పడుతోంది. బస్తర్ రేంజ్ ఐజీ సుందర్‌రాజ్ స్వయంగా లొంగిపోయిన వారికి రాజ్యాంగ ప్రతులను బహూకరించి, ప్రజాస్వామ్య వ్యవస్థలోకి వారిని ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఐజీ సుందర్‌రాజ్ మాట్లాడుతూ, "ఈరోజు ఉత్తర బస్తర్ ప్రాంతానికి చెందిన 21 మంది నక్సలైట్లు లొంగిపోయారు.




## ఈపీఎఫ్ఓ కీలక నిర్ణయం

- పీఎఫ్ పరిమితి రూ.25,000కు పెంపు?
- కోటికి పైగా ఉద్యోగులకు సామాజిక భద్రత
- త్వరలో జరగనున్న బోర్డు సమావేశంలో తుది నిర్ణయం

ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ చందాదారులకు సంబంధించి ఒక కీలక నిర్ణయం తీసుకోబోతోంది. ఉద్యోగుల భవిష్య నిధి , ఉద్యోగుల పెన్షన్ పథకంలలో తప్పనిసరిగా చేరేందుకు ప్రస్తుతం ఉన్న వేతన పరిమితిని పెంచేందుకు రంగం సిద్ధం చేస్తోంది. ప్రస్తుతమున్న రూ.15,000 నెలవారీ వేతన పరిమితిని రూ.25,000కు పెంచే ప్రతిపాదనను రాబోయే కొన్ని నెలల్లో ఆమోదించే అవకాశం ఉందని విశ్వసనీయ వర్గాల సమాచారం.

# మొంథా తుఫాన్ ఎఫెక్ట్, ఎడతెరిపి లేని వర్షాలతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న రైతులు



హుజూర్ నగర్ అక్టోబర్ 29 నిజం చెపుతాం న్యూస్ పేద ప్రజలకు సహాయక చర్యలు ఏర్పాటు చేయాలి: కొండ హరీష్ గౌడ్మొంథా తుఫాన్ ప్రభావంతో నిన్న రాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్నటువంటి వానల వలన రైతులు మరియు సామాన్య ప్రజలు చాలా రకాల అవస్థలు పడుతున్నారని ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు కొండ హరీష్ గౌడ్ మాట్లాడుతూ తుఫాన్ ప్రభావం రాబోయే రెండు, మూడు రోజులు ఉంటుంది కాబట్టి అధికార యంత్రాంగం తక్షణమే స్పందించి సహాయక చర్యలను ప్రారంభించాలని దానిలో భాగంగా వెంటనే పునరావస కేంద్రాలను ఏర్పాటు చేసి లోతట్టు ప్రాంతాలలో మరియు శిథిలావస్థ ఇండ్లలో ఉంటున్నటువంటి ప్రజలను పునరావస కేంద్రాలకు తరలించి వారికి వసతులు కల్పించాలని అదేవిధంగా చెరువులు, వాగులు పొంగుతున్నవి కాబట్టి రైతులని అప్రమత్తం చేసి వారిని పొలాల వైపుకు వెళ్లకుండా చూడాలని వీటితో పాటు మండల స్థాయిలో కాల్ సెంటర్ ని ఏర్పాటు చేసి అత్యయిక పరిస్థితుల్లో పేద ప్రజలు ఫోన్ చేస్తే సహాయం అందించే విధంగా ఏర్పాట్లు చేయాలని అలాగే ఈ రెండు రోజులు అధికారులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ క్షేత్రస్థాయిలో పరిశీలన చేయాలని ప్రభుత్వాన్ని మరియు అధికార యంత్రాంగాన్ని క డిమాండ్ చేశారు

# యువత మత్తు పదార్థాలకు బానిసకావద్దు..

**-ఎస్సై నర్సిరెడ్డి..**



చర్ల అక్టోబర్ 29 (నిజం చెపుతాం) యువత మత్తు పదార్థాలు (డ్రగ్స్ గంజాయి గుట్కా. కొక్కైన్. మత్తుపదార్థాలకు బానిసలుబానిస కావద్దని ఎస్సై నర్సిరెడ్డి యువతకు పిలుపునిచ్చారు ఈ సందర్భంగా చర్ల జూనియర్ కళాశాల నుండి 50 మంది విద్యార్థులు. వ్యాపారస్తులతో అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. యువత డ్రగ్స్ కు అలవాటు పడి వారి భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారనీ. దీంతో వారి కుటుంబాలు చిన్నాభిన్నమై రోడ్డున పడుతున్నారని అన్నారు యువత మత్తుపదార్థాలకు అలవాటు పడకుండా వారి బంగారు భవిష్యత్ ను సక్రమ మార్గములో నడుచుకోని విద్యపై దృష్టి పెట్టాలని సూచించారు డ్రగ్స్ పై యుద్ధం. చేద్దాం. డ్రగ్స్ నుతరిమేద్దాం.. అంటూనినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో వ్యాపారస్తులు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మొంథా తుపాన్ ప్రభావం తగ్గే వరకు మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- తహసీల్దారు మద్దెల రమాదేవి**



బోనకల్ అక్టోబర్ 29 నిజం చెపుతాం మొంథా తుపాన్ వర్షాభావ పరిస్థితులతో మండల ప్రజలు అప్రమత్తంగా వుంటూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తహసీల్దారు మద్దెల రమాదేవి తెలిపారు.లిముఖ్యంగా మొంథా తుపాన్ కారణంగా ఈదురుగాలి ఎక్కువ వీచే అవకాశం ఉన్నందున,పాత పడిన ఇంటిలో,పాత గోడల వద్ద ఉండకూడదు,కరెంట్ సంబంధించి పనులు చేయవద్దు, కరెంట్ స్తంభాలను తాకకూడదు,చిన్న పిల్లలు బయట ఆడుకోవడానికి వెళ్లకుండా చూసుకోవాలని తెలిపారు,వర్షం పడుతున్నపుడు రోడ్డుమీద,చెట్ల కింద ఉండకూడదు, శిథిలావస్థలో ఉన్న ఇండ్ల యందు నివాసం ప్రమాదకరమని విజ్ఞప్తి చేస్తూ సురక్షిత ప్రాంతాలకు చేరుకోవాలని సూచించారు,వరద ప్రభావం ఉన్న కాలువులు చెరువుల వద్దకు వెళ్లకుండా జాగ్రత్త ఉండాలని సూచించారు,పంచాయతీ కార్యదర్శులు,గ్రామ అధికారులు అందుబాటులో ఉంటూ ముంపు ప్రాంతాల గ్రామాలను పర్యవేక్షణా చేస్తూ ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు, తూఫాన్ ప్రభావం తగ్గే వరకు రెవిన్యూ,పంచాయతీ అధికారులు నిత్యం అందుబాటులో ఉంటూ అవసరమైన చోట సహాయక చర్యలు చేపట్టాలని సూచించారు,దయచేసి అత్యవసర సమయాలలోనే బయటకు వెళ్లాలని ఈ జాగ్రత్తలు పాటించాలని కోరారు.ప్రభుత్వం విద్యార్థులకు సెలవు ప్రకటించడంతో రెండు రోజులు తల్లిదండ్రులు పిల్లలపై శ్రద్ధ వహించి బయటకు వెళ్లకుండా తగు జాగ్రత్తలలో ఉండాలని మండల ప్రజలకు తెలియజేశారు.

# మొంథా తుఫాను భారీ వర్షాల పట్ల మండల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

**- ఎంపీడీఓ రురావత్ రమాదేవి**



బోనకల్ అక్టోబర్ 29 నిజం చెపుతాంభారీ వర్షాల నేపథ్యలో మొంథా తుఫాను తీరం దాటిన నేపథ్యంలో గత రాత్రి నుంచి ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో భారీ వర్షాల నేపథ్యంలో ఎంపీడీఓ రురావత్ రమాదేవి మండల ప్రజలకూ పలు సూచనలు ఇచ్చారు..లోతట్టు గ్రామాల ప్రజలను అప్రమత్తం చేయాలని,రైతులు,పశువుల కాపర్లు వాగులు వంకలు దాటకుండా కట్టడి చేయాలని పంచాయితీ కార్యదర్శులను ఆమె ఆదేశించారు.ఇప్పటికే మండలంలో పలు చెరువులు నిండుకుండలా ఉన్నాయని,ఈ వర్ష ప్రభావంతో వరద ఉధృతి పెరిగే అవకాశం ఉన్న దృష్ట్యా నీటిపారుదల శాఖ అధికారులు,సిబ్బంది చెరువుల వద్ద పర్యవేక్షణగా ఉండాలని ఆదేశించారు.వాతావరణ శాఖ సూచనలను ఎప్పటికప్పుడు పాటిస్తూ ఉండాలి...అత్యవసర వైద్య సేవల విషయంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని,అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు.అత్యవసర పరిస్థితిలో తప్ప ప్రజలు ఇంటి నుంచి బయటికి రావద్దు అని రమాదేవి సూచించారు.

# క్షేత్రస్థాయిలో పంటల నష్టాన్ని పరిశీలిస్తాం

**- వ్యవసాయ విస్తరణ అధికారి ప్రియదర్శిని**




వంగూర్ అక్టోబర్ 29 ( నిజం చెపుతాం)నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం వంగూరు మండలంలో మొ%శీ%థా తుఫాన్ కారణంగాఇటీవలి రెండు రోజులుగా కురిసిన అకాల వర్షాల వలన జిల్లాలో పలు ప్రాంతాల్లో పంటలకు గణనీయమైన నష్టం జరిగింది. వర్షం కొద్దిగా తగ్గిన తర్వాత, పరిస్థితులను అంచనా వేసేందుకు వ్యవసాయ మరియు రెవెన్యూ శాఖల సంయుక్త సమన్వయంతో పంట నష్టం అంచనా కార్యక్రమాన్ని చేపడుతున్నాము.గ్రామ పరిపాలన అధికారులు , మండల వ్యవసాయ విస్తరణ అధికారి ప్రియదర్శిని క్షేత్ర స్థాయిలో పర్యటించి పంటల నష్టాన్ని పరిశీలిస్తారు. రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడి పంట పరిస్థితులను నమోదు చేస్తారు.వర్షం నిలిచిన తర్వాత రైతులు తమ పంట పొలాల్లో నీళ్లు నిల్వ కాకుండా చూసుకోవాలి. నీరు నిల్వ ఉండటం వలన వేరు కుల్లిపోవడం, పంట దిగుబడి తగ్గే అవకాశం ఉంటుంది. కాబట్టి పొలాల్లో నీటి పారుదల సదుపాయాలు చేయడం అవసరం.పంటలు పునరుద్ధరించుకునే దిశగా రైతులకు తగిన సాంకేతిక సూచనలు అందించబడతాయి అని పేర్కొన్నారు.

# అకాల వర్షాల కారణంగా ఇళ్లలోకి చేరిన నీరు




వంగూర్ అక్టోబర్ 29 (నిజంచెపుతాం) నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం వంగూరు మండలంలో నీ అన్ని గ్రామాలలో మొ%శీ%థ తుఫాన్ దెబ్బతీసింది. చౌదర్పల్లి గ్రామంలో మంగళవారం రాత్రి కురిసిన వర్షానికి ఇళ్లలోకి వర్షం నీరు చేరింది. అటు గ్రామాన్ని నలదిక్కుల ఎటు పోకుండా వర్షపు నీరు రోడ్డుపై పారుతుంది. దీంతో బస్సు రవాణా సౌకర్యం కూడా లేకుండా పోయింది. అకాల వర్షాల కారణంగా గ్రామంలోని పత్తి పంట వరి పంట పూర్తిగా దెబ్బతింది. పంట నష్టాన్ని పర్యవేక్షించి నష్టపోయిన రైతును ఆదుకోవాలని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# షాద్ నగర్ మున్సిపల్ పరిధిలోని పౌల్ట్రీ రైతుల ఆస్తి పన్ను బకాయిల రద్దు పట్ల హర్షం





రంగారెడ్డి జిల్లా, షాద్ నగర్ అక్టోబర్ 29 (నిజం చెపుతాం)బీ మున్సిపాలిటీ పరిధిలో గల పౌల్ట్రీ రైతులకు విధించిన ఆస్తి పన్ను బకాయిలను రద్దు చేస్తూ తెలంగాణ ప్రభుత్వం జీవో ను తీసుకురావటం పై షాద్ నగర్ పౌల్ట్రీ రైతులు తెలంగాణ పౌల్ట్రీ ఫెడరేషన్ రాష్ట నాయకులు పాతూరి వెంకటరావు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని వారి నివాసంలో కలుసుకుని శాలువా ఘనంగా సన్మానించి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా పౌల్ట్రీ ఫెడరేషన్ రాష్ట నాయకులు పాతూరి వెంకటరావు మాట్లాడుతూ... 80 వ దశకంలో సుమారు 200 కుటుంబాలు అప్పటి చటాన్ పల్లి గ్రామ పంచాయతీలో పౌల్ట్రీ ఫారాలను నెలకొల్పుకుని జీవనం సాగిస్తూ వస్తున్నారని, అప్పట్లో గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీలలో కోడా పౌల్ట్రీ లకు ఆస్తి పన్ను మినహాయింపు ఉండేది అని అన్నారు. అప్పటి కాంగ్రెస్ కిరణ్ కుమార్ రెడ్డి ప్రభుత్వం షాద్ నగర్ ను మున్సిపాలిటీ గా మార్చి చటాన్ పల్లి గ్రామాన్ని మున్సిపాలిటీ లో విలీనం చేయటం జరిగింది అని , అప్పటి నుండి మున్సిపల్ అధికారులు ఎవరితో సంప్రదించ కుండా ఇష్టానుసారం గా ఆస్తి పన్ను కట్టాలని రైతులపై ఆస్తి విధిస్తూ, కట్టాలని వత్తిడి చేస్తూ వచ్చారు అన్నారు.. దీనిపై పౌల్ట్రీ రైతుల తరుపున ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం లో ఉన్న మంత్రులను కలసి విన్నవించటం, తెలంగాణ వచ్చిన తరువాత రాష్ట్ర మంత్రులు నిరంజన్ రెడ్డి, కేటీఆర్, ఈటెల రాజేందర్ మరియు ఎంపీ రంజిత్ రెడ్డి లను అనేక మార్లు కలవటం రైతుల బాధలు చెప్పటం, ఇలా నిరంతరం పోరాడటం వల్ల అప్పటి కేసీఆర్ ప్రభుత్వం 2021 లో రాష్ట వ్యాప్తంగా పౌల్ట్రీ లకు సంబంధించిన అన్ని రకాల పన్ను లు రద్దు చేస్తూ జీవో ను విడుదల చేయటం జరిగిందని అన్నారు. కానీ ఆనాటి మున్సిపల్ అధికారులు కావాలని బకాయిల పేరుతో రైతుల పై కోర్టు లో కేసులు వేసి రైతులను ఇబ్బందులకు గురి చేయటం జరిగిందని , దీనిపై కోర్టులో పోరాడుతూ, ప్రస్తుత ప్రభుత్వంలో ఉన్న రాష్ట్ర పీఏసీ ఛైర్మన్ ఆరేకపూడి గాంధీ సహకారంతో, ముఖ్య మంత్రి ప్రధాన సలహాదారుడు వేంనరేందర్ రెడ్డి లను కలవడం వారి కృషితో, స్తానిక ఎమ్మెల్యే శంకరయ్య సహకారంతో రైతుల సమస్యను మానవతా దృక్పథంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్ళి, రైతులపై ఉన్న ఆస్తి పన్ను బకాయిలను రద్దు చేస్తూ జీవో తీసుకురావడం ఆనందదాయకం అన్నారు. రైతులకు సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, వేంనరేందర్ రెడ్డి కి, అన్ని రకాలుగా మాకు అండదండలు అందిస్తూ, మా వెన్నటి ఉన్న అరెకపూడి గాంధీ కి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కి మరియు స్తానిక ఎంఎల్ఏ శంకరయ్యకు పౌల్ట్రీ రైతుల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పౌల్ట్రీ రైతులు గుదే వసంతరావు, మక్కాపాటి మల్లేశ్వర రావు, కొంరపాటి శ్రీనివాస రావు, మలినేని సాంబశివ రావు, కొడాలి సురేష్, మలినేని శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

# నవంబర్ 2 నుండి వనస్థలిపురం లో ప్రకృతి ఆరోగ్య మహోత్సవం



సోమాజిగూడ అక్టోబర్ 29(నిజం చెప్తాం): ప్రకృతి వైద్యాన్ని ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్ళాలనే సదుద్దేశ్యంతో నవంబర్ రెండవ తేదీ నుండి వనస్థలిపురంలో ప్రకృతి ఆరోగ్య మహోత్సవం ను ఏర్పాటు చేస్తున్నట్లు సిద్దార్థ యోగి విద్యాలయం డాక్టర్ రామచంద్ర తెలిపారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేడు ఆధునిక జీవన శైలితో ప్రజల్లో కృత్రిమ మైన పద్ధతులు వచ్చి చేరాయని, అందువల్ల అనేకమంది దీర్ఘ కాలిక రోగాల బారిన పడుతున్నారన్నారు.తాత్కాలిక ఉపశమనం కోసం ఉపయోగించాల్సిన మందులను నేడు ప్రజలువ్యాధులను తగ్గించుకోవడం కోసం వాడుతున్నారని, అందువల్లే జీవితాంతం మందులను వాడాల్సిన దుస్థితి వచ్చిందన్నారు.మారిన జీవన శైలిని, సహజ జీవన శైలిగా మార్చుకోవడాన్ని ఆధునిక విజ్ఞాన శాస్త్రం తెలియజేస్తుందన్నారు.ప్రకృతి వైద్య విధానం పట్ల అవగాహన కల్పించడానికి ఈ ప్రకృతి ఆరోగ్య మహోత్సవం ఉపకరిస్తుందని ఈ మహోత్సవానికి నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ నేచురోపతి డైరెక్టర్ డాక్టర్ సత్యలక్ష్మి, పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్,శాంత బయో టెక్ వరప్రసాద్ రెడ్డి లతో పాటు పలువురు ప్రముఖులు హాజరు కానున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యాలయం సభ్యులు కె వి అప్పారావు, శ్యామ్ సుందర్, ప్రసాద్, ఇంద్రాణి తదితరులు పాల్గొన్నారు.

# జీవో నెంబర్ 51ని రద్దు చేయాలి సిఐటియు

**- సిఐటియు జిల్లా అధ్యక్షులు బి ఆంజనేయులు**



వంగూర్ అక్టోబర్ 29 (నిజంచెపుతాం)గ్రామపంచాయతీ ఉద్యోగులకు కార్మికులకు నష్టం కలిగించే జీవో నెంబర్ 51 ని వెంటనే ప్రభుత్వం రద్దు చేయాలని సిఐటి జిల్లా అధ్యక్షులు బి ఆంజనేయులు డిమాండ్ చేశారు ఆయన వంగూరు మండల కేంద్రంలో జరిగిన గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ యూనియన్ అండ్ వర్కర్స్ యూనియన్ జనరల్ బాడీ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను విధానాలను అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తుందని ఆయన విమర్శించారు ఎన్నికల ముందు మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేస్తామని కనీస వేతనాలు అమలు చేస్తామని గ్రామపంచాయతీ కార్మికులకు ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి నెరవేర్చలేదని ఆవేదన వ్యక్తం చేశారు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని పిఎఫ్ ఈఎస్ఐ ప్రమాద బీమా ఉద్యోగ భద్రత బీమా తదితర సౌకర్యాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న పోరాటాలకు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు జిల్లా నాయకులు బాలస్వామి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలియజేశారు అనంతరం గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ వంగూరు మండల నూతన కమిటీని సిఐటియు జిల్లా అధ్యక్షులు బి ఆంజనేయులు సిఐటియు వంగూరు మండల కార్యదర్శి బి శివరాములు సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. గౌరవ అధ్యక్షులు గా మౌలాన్ అధ్యక్షులు గా అకిన మోని రాఘవేందర్ ఉపాధ్యక్షులుగా సల్వాది లింగమయ్య ఆర్కపల్లి లక్ష్మయ్య కార్యదర్శిగా నూనె జనార్ధన్ సహాయ కార్యదర్శులు రోడ్డ సురేష్ అంకురి రేణుక కోశాధికారిగా పెరుమాండ్ల వెంకటయ్య కమిటీ సభ్యులు శ్రీశైలం శ్రీను రామస్వామి కాంతమ్మ రమేష్ బాలయ్య మాధవులు లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు రాఘవేందర్ ఉపాధ్యక్షులు లింగమయ్య లక్ష్మయ్య కార్యదర్శి జనార్ధన్ సురేష్ రేణుక వెంకటయ్య బాల నారాయణ లక్ష్మయ్య జంగయ్య లక్ష్మయ్య గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

# ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి

**- భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం**




షాద్ నగర్ అక్టోబర్ 29 (నిజం చెపుతాం)బీ విద్యార్థిని విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. భారీ వర్షాలను సైతం లెక్కచేయకుండా పెద్ద సంఖ్యలో చలో కలెక్టరేట్ ధర్నా కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం షాద్ నగర్ నియోజకవర్గ అధ్యక్షులు శీలం శ్రీకాంత్ మరియు బీఆర్ఎస్వి నాయకులు పాల్గొన్నారు. ఈ రోజు బిఆర్ఎస్వీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా చలో కలెక్టరేట్ ధర్నా కార్యక్రమంలో భాగంగా రంగారెడ్డి కలెక్టరేట్ ఎదుట బీఆర్ఎస్వీ నాయకులతో కలిసి ధర్నా నిర్వహించడం జరిగింది..వేంటనే ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలని ప్లకార్డులు ప్రదర్శిస్తూ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు....

# అడిగిన వెంటనే బోర్ వేయించిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఆడే గజేందర్

బోథ్ అక్టోబర్ 29,(నిజం చెపుతాం) : మండలం పోచ్చెర గ్రామంలో రాంనగర్ కాలనీ వాసులు నీటి సమస్య ఉండదని బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించి బోర్ వేయించి వారికి నీటి సమస్యను తీర్చినందుకు కాలనీవాసులు ఆడే గజేందర్ శాలువాతో సన్మానించారు. అదేవిధంగా కాలనీ వాసులతో కలిసి నూతన బోర్ ను బటన్ వేసి స్టార్ట్ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకొస్తే, సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేస్తానని ఆయన అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ



నాయకులు ,కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పకడ్బందిగా సర్వే నిర్వహించాలి

### -బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్

ఇచ్చోడ అక్టోబర్ 29,(నిజం చెపుతాం) : బజార్హత్నూర్ మండలంలోని దేగామా ముంపు బాధితులకు న్యాయం చేసేవిధంగా చూడాలని గతంలో జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు కోరగా బుధవారం రెవెన్యూ అధికారులు ముంపు ప్రాంతాల్లో సర్వే నిర్వహించారు, అధికారాలతో కలిసి సర్వేలో బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ , ఆదిలాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల నర్సయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆడే గజేందర్ అధికారులతో మాట్లాడుతూ పకడ్బందిగా సర్వే నిర్వహించి, ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలని కోరారు. సర్వే ఆధారంగా బాధితులకు న్యాయం చేసేవిధంగా జిల్లా ఇంచార్జి మంత్రి మాట్లాడుతానని ఎవరు అధైర్య పడవద్దు అని ఇది



ప్రజా పాలన ప్రభుత్వం అని బాధితులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో బోథ్ మార్కెట్ అధ్యక్షులు బొడ్డు గంగయ్య మండల అధ్యక్షులు జల్కే పాండురంగ్ బోథ్ నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు బద్దం పోతారెడ్డి నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులున్నారు.

# పాఠశాల క్రీడా సమైక్య జిల్లా స్థాయి వాలీబాల్, జట్లు ఎంపికలు

అక్టోబర్ 29:( నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం) పాఠశాల క్రీడా సమైక్య జిల్లా స్థాయి వాలీబాల్, ఆర్చరీ జట్ల ఎంపికలు పాఠశాల క్రీడా సమైక్య నిర్మల్ జిల్లా ఆధ్వర్యంలో బాల, బాలికల జిల్లా స్థాయి వాలీబాల్ (%ఖ%-14) మరియు ఆర్చరీ (%ఖ-14, ఖ%-17) జట్ల ఎంపికలను నవంబర్ 1వ తేదీన (శనివారం) నిర్వహించనున్నట్టు జిల్లా విద్యాశాఖాధికారి దర్శనం భోజన్న, ఎస్‌జీఎఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎ.రవీందర్ గౌడ్ తెలిపారు. వాలీబాల్ ఎంపికలు నిర్మల్ రవీ హైస్కూల్‌లో, ఆర్చరీ ఎంపికలు దయంగాపూర్‌లోని ఏహెచ్‌ఎస్ బాలుర పాఠశాలలో జరగనున్నాయి. పాల్గొనే క్రీడాకారులు తమ పాఠశాల నుండి బోనాఫైడ్ సర్టిఫికేట్, ప్రస్తుత తరగతి వివరాలు, జనన సర్టిఫికేట్, గత సంవత్సరం ప్రోగ్రెస్ కార్డ్, ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలను తప్పనిసరిగా తీసుకురావాలని సూచించారు. ఉదయం 9 గంటలకు క్రీడాకారులు రిపోర్ట్ చేయవలసి ఉంటుంది. వాలీబాల్ ఎంపికలు మధ్యాహ్నం 12:30 గంటలకు ముగుస్తాయి. వయో పరిమితి ప్రకారం %ఖ%-14 క్రీడాకారుల కట్ ఆఫ్ తేదీ 01.01.2012 కాగా, %ఖ%-17 క్రీడాకారుల కటాఫ్ తేదీ 01.01.2009 గా నిర్ణయించారు. వాలీబాల్ పోటీ కన్వీనర్ రవీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు ఎ. వెంకటేశ్వరరావు, ఆర్గనైజర్ పి.ఈ.టి. కె. భోజన్న. ఆర్చరీ పోటీ కన్వీనర్ ఎన్. శైలజ, ఆర్గనైజర్లు బి. రమేష్, అంబేద్కర్. క్రీడాకారులు సమయానికి హాజరుకావాలని ఎస్‌జీఎఫ్ కార్యదర్శి తెలిపారు.నిర్మల్ జిల్లా ఆధ్వర్యంలో బాల, బాలికల జిల్లా స్థాయి వాలీబాల్ (%ఖ%-14) మరియు ఆర్చరీ (%ఖ-14, ఖ%-17) జట్ల ఎంపికలను నవంబర్ 1వ తేదీన (శనివారం) నిర్వహించనున్నట్టు జిల్లా విద్యాశాఖాధికారి దర్శనం భోజన్న, ఎస్‌జీఎఫ్ ఆర్గనైజింగ్



సెక్రటరీ ఎ.రవీందర్ గౌడ్ తెలిపారు. వాలీబాల్ ఎంపికలు నిర్మల్ రవీ హైస్కూల్‌లో, ఆర్చరీ ఎంపికలు దయంగాపూర్‌లోని ఏహెచ్‌ఎస్ బాలుర పాఠశాలలో జరగనున్నాయి. పాల్గొనే క్రీడాకారులు తమ పాఠశాల నుండి బోనాఫైడ్ సర్టిఫికేట్, ప్రస్తుత తరగతి వివరాలు, జనన సర్టిఫికేట్, గత సంవత్సరం ప్రోగ్రెస్ కార్డ్, ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలను తప్పనిసరిగా తీసుకురావాలని సూచించారు. ఉదయం 9 గంటలకు క్రీడాకారులు రిపోర్ట్ చేయవలసి ఉంటుంది. వాలీబాల్ ఎంపికలు మధ్యాహ్నం 12:30 గంటలకు ముగుస్తాయి. వయో పరిమితి ప్రకారం %ఖ%-14 క్రీడాకారుల కట్ ఆఫ్ తేదీ 01.01.2012 కాగా, %ఖ%-17 క్రీడాకారుల కటాఫ్ తేదీ 01.01.2009 గా నిర్ణయించారు. వాలీబాల్ పోటీ కన్వీనర్ రవీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు ఎ. వెంకటేశ్వరరావు, ఆర్గనైజర్ పి.ఈ.టి. కె. భోజన్న. ఆర్చరీ పోటీ కన్వీనర్ ఎన్. శైలజ, ఆర్గనైజర్లు బి. రమేష్, అంబేద్కర్. క్రీడాకారులు సమయానికి హాజరుకావాలని ఎస్‌జీఎఫ్ కార్యదర్శి తెలిపారు.

# గ్రీవెన్స్ డే సందర్భంగా బైంసాలో ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ







అక్టోబర్ 29 :(నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం) భైంసా ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్ ప్రజల ఫిర్యాదులను స్వీకరించారు. భైంసా సబ్‌డివిజన్ పరిధిలోని గ్రామాల నుంచి వచ్చిన ఎనిమిది మంది అర్జిదారుల ఫిర్యాదులపై తక్షణమే స్పందించి, సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి బాధితులకు చట్టపరమైన సహాయం వెంటనే అందించాలని సూచించారు. సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కుటుంబ వివాదాల పరిష్కారంలో షీ టీం సిబ్బంది ఇరు వర్గాలకు కౌన్సిలింగ్ నిర్వహించగా, కొన్ని కుటుంబాలు తిరిగి కలుసుకున్నాయి. భైంసాలోనే కౌన్సిలింగ్ సదుపాయం కల్పించినందుకు బాధితులు సంతృప్తిని వ్యక్తం చేశారు. గతంలో వచ్చిన ఫిర్యాదుల పరిష్కార స్థితి, పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదుల పురోగతిని సమీక్షించి వాటిని వేగంగా పరిష్కరించాలన్నారు.

# లంపి స్కిన్ సోకిన దూడను పరిశీలిస్తున్న డాక్టర్ రాథోడ్ జీవన్

నేరడిగొండ అక్టోబర్ 29 (నిజం న్యూస్, ప్రతినిధి): ఆదిలాబాద్ జిల్లాలోని నేరడిగొండ మండలం లో గల కుమారి గ్రామంలో ఈ రోజు పశు వైద్య డాక్టర్ రాథోడ్ జీవన్ ఆధ్వర్యంలో గాలికుంటూ వ్యాధి టీకాలను దాదాపు 250 పశువులు ఆవులకు, బర్రెలకు, గొర్రెలకు, టీకాలు వేశారు. టీకాలు వేస్తుండగా లంపి స్కిన్ వ్యాధితో బాధపడుతున్న లెగ దూడను రాథోడ్ జీవన్ సిబ్బందితో కలిసి పరిశీలించారు. అనంతరం గ్రామ ప్రజలతో రాథోడ్ జీవన్ మాట్లాడుతూ లంపి స్కిన్ వస్తే తీసుకోవలసిన జాగ్రత్తలను సూచించారు. ప్రతి ఒక్కరూ తమ పశువులకు గాలి కుంటి వ్యాధుల టీకాలను వేయించాలని గాలి కుంటి వ్యాధిని నివారించాలని తెలిపారు. ఇందులో గోపాలమిత్ర కూన సురేష్, వి ఎల్ ఓ వెంకటరమణ, ఎల్ ఎస్ ఏ అరుణ్, ఓఎస్ శివ ఉన్నారు.

# పండించిన పంటను కొనాలని ధర్నా చేస్తే రైతులపై కేసులు వేస్తారా..

### - రైతులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలి మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్
### - సోనాల మండల కేంద్రంలో నల్ల బ్యాడ్జి లతో నిరసన...

నేరడిగొండ అక్టోబర్ 29,(నిజం న్యూస్, ప్రతినిధి): ఆదిలాబాద్ జిల్లా సోనాల మండల కేంద్రంలో మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్ మాట్లాడుతూ సోమవారం రైతులు తాము పండించిన సోయా మరియు మొక్కజొన్న పంటను కొనుగోలు చేయమని సోనాల అంతరాష్ట్ర రహదారిపై ధర్న నిర్వహించుకుంటే రైతులపై కేసు వేయడం సిగ్గుచేటు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినటువంటి ఆరు గ్యారెంటీలు అమలు చేయడంలో విఫలమైందని, కాంగ్రెస్ పార్టీ నాయకుల ఒత్తిడి చేయడం వల్లే రైతులపై కేసులు చేయడం, రైతుల సహనాన్ని పరీక్ష చేయడం ప్రభుత్వానికి మంచిది కాదని రైతుల తలుచుకుంటే రాజ్యాలు కూలిపోతాయని అన్నారు. రేపు గురువారం రైతులపై కేసులు వేసినందుకు సోనాల లో స్వచ్ఛందంగా సంపూర్ణ బంద్ పాటించాలని వ్యాపార మరియు వాణిజ్య సంస్థలు మద్దతు ఇవ్వాలని అన్నారు. కాంగ్రెస్ నాయకులకు రైతులపై ప్రేమ ఉంటే వెంటనే సోనాల లో సోయా మరియు మొక్కజొన్న



కేంద్రాన్ని ప్రారంభించి .రైతులకు మేలు చేయాలన్నారు. అంతేకానీ రైతుల పై కేసులు వేసి రైతు వ్యతిరేక విధానాలు అవలంబించడం సరికాదన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు సోనాల మండల కేంద్రంలో సోయా కొనుగోలు కేంద్రం ప్రారంభించకపోతే బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ద్వారా కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించే విధంగా చేస్తామన్నారు, దీనికి కాంగ్రెస్ పార్టీలకు నాయకులు సహకరించాలన్నారు. కార్యక్రమంలో రైతులు, బిఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ అధికారులకు సిబ్బందికి ఎస్సే రైటింగ్ టెస్ట్

### - జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు రైటింగ్ టెస్ట్ జిల్లాలో అమరవీరుల వారోత్సవాల సందర్భంగా

అక్టోబర్ 29 నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం)పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు పురస్కరించుకొని జిల్లా ఎస్పీ డా .జి. జానకి షర్మిల ఐపిఎస్ ఆదేశానుసారం ఏఆర్ ముఖ్య కార్యాలయం లో పోలీస్ సిబ్బందికి ఎస్సే రైటింగ్ కాంపిటేషన్ టెస్ట్ నిర్వహించడం జరిగింది. కానిస్టేబుల్ నుండి ఏఎస్ఐ వరకు పని చేయు ప్రదేశంలో లింగ వివక్ష అనే అంశంపై ఎస్సే రైటింగ్ నిర్వహించడం జరిగింది.ఎస్ఐ నుండి ఆ



పై స్థాయి అధికారి వరకు గ్రౌండ్ లెవెల్ లో పోలీసులు బలోపేతం చేయడం అనే అంశంపై ఎస్సే రైటింగ్ నిర్వహించడం జరిగింది.ఈ కాంపిటీషన్ లో ఐదుగురు ఆర్ .ఎస్. ఐ లు,46 మంది హెడ్ కానిస్టేబుల్స్, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు. ఇందులో కానిస్టేబుల్ నుండి ఏఎస్ఐ వరకు ముగ్గురిని సెలెక్ట్ చేసి, ఎస్ఐ నుండి పై స్థాయి అధికారి వరకు ముగ్గురిని సెలెక్ట్ చేసి, ఆరుగురు పేర్లను రాష్ట్ర స్థాయికి పంపించడం జరుగుతుంది. పోలీస్ అమరవీరుల సంస్మరణం వారోత్సవాల్లో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. రాష్ట్రస్థాయిలో సెలెక్ట్ అయిన పోలీస్ అధికారులకు సిబ్బందికి అప్రిసియేషన్ సర్టిఫికెట్, నగదు రివార్డు అందజేయడం జరుగుతుంది.

# జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో నేరడిగొండ బిఆర్ఎస్ నాయకులు

నేరడిగొండ అక్టోబర్ 29,(నిజం న్యూస్, ప్రతినిధి): అదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండలం నుండి ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఆదేశాల మేరకు నేరడిగొండ మండలం నుండి ప్రచారానికి వెళ్లిన బి ఆర్ ఎస్ నాయకులు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు .నేరడిగొండ మండల భారాస నాయకులు సాబ్లే సంతోష్ సింగ్, రాథోడ్ రాజశేఖర్. జూబ్లీహిల్స్ భారత రాష్ట్ర సమితి



అభ్యర్థి మాగంటి సునీత గోపినాథ్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం చేపట్టారు. నేరడిగొండ బి ఆర్ ఎస్ నాయకులు సాబ్లేసంతోష్ మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ప్రజల నుండి వస్తున్నటువంటి స్పందన చూస్తుంటే బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ భారీ మెజారిటీతో గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

# ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో 30న తెలంగాణ రాష్ట్రంలో విద్యాసంస్థలు బంద్

### - తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ ఫీజు రియంబర్స్ మెంట్స్ స్కాలర్ షిప్స్ విడుదల చేయాలి

అక్టోబర్ 29( నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం)ఫీజు బకాయిలకు సంబంధం లేకుండా విద్యార్థులకు సర్టిఫికెట్స్ ఇవ్వాలి30వ తారీకు జరగబోయే రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్ విజయవంతం చేయాలి.ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ దిగంబర్ 30వ తారీకు జరగబోయే రాష్ట్రవ్యాప్త బంద్ విజయవంతం చేయాలని. జిల్లా కన్వీనర్ దిగంబర్ ఇంటర్మీడియట్ ఇంజనీరింగ్ ప్రొఫెషనల్ డిగ్రీ పీజీ విద్యాసంస్థలు యూనివర్సిటీలు 30 వ తారీఖు ఎస్ఎఫ్ఐ రాష్ట్రవ్యాప్త బందులో భాగంగా విద్యా సంస్థలు సహకరించాలని వారు అన్నారు విద్యార్థులకు బకాయిలు చెల్లించకపోవడం వల్ల విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారని, కాలేజీ లల్లా విద్యార్థుల సర్టిఫికెట్లు ఇవ్వటానికి కాలేజీ యాజమాన్యాలు ఇబ్బందులకు గురి చేస్తున్నారని, వారి యొక్క స్కాలర్షిప్స్ ఫీజు రియంబర్స మెంట్స్ వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.గతంలో 1200 కోట్లు ఫీజు రిమెంబర్స మెంట్స్ ఇవ్వాలని విద్యార్థి సంఘాలు డిమాండ్. చేయగా 300 కోట్లు దసరాకి ఇస్తామని, మిగిలిన 300 కోట్లు దీపావళి కి ఇస్తామని, మిగిలిన 600 కోట్లు నవంబర్ మొదటివారం ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చింది. కానీ ఈరోజు దాకా ఒక్క రూపాయి కూడా కాలేజీ యజమాన్యం




ఖాతాలో పడింది లేదు. కావున 30వ తారీకు జరగబోయే ఎస్ఎఫ్ఐ రాష్ట్రవ్యాప్త బందును విజయవంతం చేయాలని కోరుతున్నాము.తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ ఫీజు రియంబర్స్ మెంట్స్ స్కాలర్షిప్స్ విడుదల చేయాలని. ఫీజు బకాయిలతో సంబంధం లేకుండా విద్యార్థులకు సర్టిఫికెట్స్ ఇవ్వాలని. సర్టిఫికెట్స్ ఇవ్వకుండా ఫీజులను డిమాండ్ చేసే విద్యా సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఇంటర్మీడియట్ ఇంజనీరింగ్ మరియు ఆల్ ప్రొఫెషనల్ డిగ్రీ విద్యాసంస్థలు యూనివర్సిటీల రాష్ట్ర బంద్ విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నితిన్ కార్తీక్ ఆదాన్ తదితరులు పాల్గొన్నారు

# నూతన కాలనీకి విద్యుత్ సరఫరా అందించాలి

లోకేశ్వరం,అక్టోబర్ 29 (నిజం చెపుతాం) నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండలంలోని బామ్ని కె గ్రామంలో నూతనంగా ఏర్పడిన కాలనీలో విద్యుత్ సరఫరా లేదని కాలనీకి విద్యుత్ సరఫరా అందించాలని కోరుతూ బుధవారం ముధోల్ నియోజకవర్గ ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ ను తన నివాసంలో కలసి వినతి పత్రం అందించారు. ఈ విషయంపై స్పందించిన ఎమ్మెల్యే ఈ విషయంపై విద్యుత్ శాఖ సిబ్బంది తో ఆ కాలనీకి విద్యుత్ సరఫరా అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, విడిసి సభ్యులు, బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# రిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న యువకుడిని పరామర్శ

### - బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్

ఇచ్చోడ అక్టోబర్ 29,(నిజం చెపుతాం): ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని రిమ్స్ ఆసుపత్రిలో నేరడిగొండ మండలానికి చెందిన లింగు పటేల్ కుమారుడు చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న ఆడే గజేందర్ ఈ రోజు ఆసుపత్రికి వెళ్ళి పరామర్శించి ఆరోగ్యక్షేమాలు అడిగి తెలుసుకున్నారు మెరుగైన వైద్యం అందించాలని రిమ్స్ డైరెక్టర్ జై సింగ్ రాథోడ్ తెలిపారు ఆయన వెంట బోథ్ మాజీ ఎంపీటీసీ కుర్మే మహేందర్, నాయకులు యండి సద్దాం, మురళి గౌడ్ తదితరులు ఉన్నారు.



# గుండాలలో కమ్యూనిటీ కాంటాక్ట్ ఆపరేషన్

**- 36 బైకులు, ఆరు ఆటోలు, రెండు ట్రాక్టర్లు స్వాధీనం**



ఇచ్చోడ అక్టోబర్ 29,(నిజం చెపుతాం): అదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు, ఉట్నూర్ అదనపు ఎస్పీ కాజల్ సింగ్ ఆధ్వర్యంలో బుధవారం ఉదయం ఇచ్చోడ మండలం గుండాల గ్రామంలో కమ్యూనిటీ కాంటాక్ట్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ ఆపరేషన్లు తగిన రిజిస్ట్రేషన్ పత్రలు లేకుండా ఉన్న 36 బైకులు, 6ఆటోలు,2 ట్రాక్టర్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. తరువాత అదనపు ఎస్పి కాజల్ సింగ్ ఐపీఎస్ గ్రామ ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించి, పోలీసుల సేవలో ప్రజల శ్రేయస్సు కోసం ఎల్లప్పుడూ కొనసాగుతాయని పేర్కొన్నారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని సూచించారు. అలాగే సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తూ, నేరం జరిగిన 24 గంటల్లోపే 19 30 మెంబర్లకు కాల్ చేయాలని ప్రజలకు సూచించారు. మాదకద్రవ్యాల గంజాయి ,డ్రగ్స్ వినియోగం ప్రమాదకరమని హెచ్చరించారు. సెకండ్ హ్యాండ్ వాహనాలు కొనుగోలు చేసిన వెంటనే తమ పేరుతో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని, అలాగే ప్రతి వాహనదారుడు డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా కలిగి ఉండాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇచ్చోడ సిఐ బండారి రాజు, ఎస్సై పురుషోత్తం, ఎల్. శ్రీకాంత్, ఇమ్రాన్, పూజ, ఇచ్చోడ సర్కిల్ పోలీస్ సిబ్బంది మరియు స్పెషల్ పార్టీ పోలీసులు పాల్గొన్నారు.

# నవంబర్ 1 చలో హైదరాబాద్ పోస్టర్ ఆవిష్కరణ

గరిడేపల్లి అక్టోబర్ 29 (నిజం చెపుతాం) సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి అయినా సిజెఐ బి.ఆర్. గవాయ్ పై జరిగిన దాడిని ఖండిస్తూ నవంబర్ 1 హైదరాబాద్ లో నిరసన పేరిట దళితుల ఆత్మగౌరవ మహా ర్యాలీని మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు నిర్వహించడం జరుగుతుందని, ఎం ఎస్ ఎఫ్ సూర్యాపేట జిల్లా కన్వీనర్ మందాడి నవీన్ బుధవారం రోజు గరిడేపల్లి మండల కేంద్రంలో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో గరిడేపల్లి మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు కొత్తపల్లి రవి మాట్లాడుతూ రాజ్యాంగం ద్వారా పనిచేసే దేశా అత్యున్నత న్యాయస్థానం అయినా సుప్రీంకోర్టులోనే ఒక దేశ ప్రధాన న్యాయమూర్తికి రక్షణ లేదని, సనాతన ధర్మం పేరిట జరుగుతున్న అరాచకాలు రాజ్యాంగ విరుద్ధమని, ఇలాంటి పైశాచిక ఆనందాలు మళ్ళీ పునరావృతం కాకుండా దాడికి పాల్పడిన రాకేష్ కిషోర్, దాడికి ప్రేరేపితమైన వ్యక్తులను వెంటనే శిక్షించాలని, ఈ దాడిని మేము భారత రాజ్యాంగంపై జరిగిన దాడిగా, దేశ ప్రతి ఒక్క పౌరుడిపై జరిగిన దాడిగా, దేశ న్యాయ వ్యవస్థలపై జరిగిన దాడిగా పరిగణిస్తున్నామని , అందువలన నవంబర్ ఒకటో తారీఖున రాష్ట్ర రాజధానిలో దేశ ఇతర రాష్ట్రాల నుంచి విచ్చేస్తున్న తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నిరసనకారుల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ప్రపంచ దేశాలు మొత్తం




హైదరాబాద్ వైపు చూసే విధంగా, ఆత్మగౌరవ మహా ర్యాలీని నిర్వహిస్తామని, ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరు కూడా స్వచ్ఛందంగా, హైదరాబాద్ కి నవంబర్ ఒకటిన భారీ ఎత్తున తరలి రావాలని పిలుపు ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో గరిడేపల్లి మండల ఎంఆర్పిఎస్ ఎంఎస్సీ కోఆర్డినేటర్ కుర్రి వెంకన్న, కళాకారుల సూర్యాపేట జిల్లా అధ్యక్షులు కోట వీరస్వామి, మండల ప్రచార కార్యదర్శి కడప వీరస్వామి, ఉపాధ్యక్షులు దూరే వినోద్, గారకుంట తండా గ్రామ అధ్యక్షులు బచ్చలకూరి నవీన్, రాజ మహమ్మద్, పిట్ట శ్రీను, కాశయ్య, మహేష్,మచ్చ వేణు, పిట్ట నాగరాజ్, రాజరత్నం, సిద్ధు, నకరికంటి రవి, బచ్చలకూరి నాగార్జున, అలంపల్లి శేఖర్, కొత్తపల్లి పవన్, కోటయ్య మొదలైన వారు పాల్గొన్నారు.

# తుఫాన్ ప్రభావంతో ఆగవైన పంటలు

హుజూర్ నగర్ అక్టోబర్ 29 నిజం చెపుతాం న్యూస్ నష్టపోయిన రైతాంగానికి ఎకరాకు 35వేలు నష్టపరిహారం చెల్లించాలి.మొంథ తుఫానుతో పంటలు ఆగమాగం అయి రైతాంగం తీవ్రంగా నష్టపోయారని,నష్టపోయిన ప్రతి ఎకరాకు 35వేల నష్టపరిహారం చెల్లించాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం హుజూర్నగర్ పరిసర ప్రాంతాల్లో తుఫానుకు నీట మునిగిన,నేలమట్టమైన పంట పొలాలను రైతు సంఘం, ప్రజాసంఘాల బృందంతో కలిసి పరిశీలించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ నీట మునిగిన పొలాలను చూస్తుంటే కడుపు తరుక్కుపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వానాకాలం నాట్లు వేసింది మొదలు నిన్న మొన్నటి వరకు యూరియా కొత్తతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న రైతాంగం అష్ట కష్టాలు పడి పంటలను కాపాడుకునేందుకు తీవ్రంగా శ్రమించారన్నారు. తీరా 15 20 రోజుల్లో పంటలు చేతికొస్తుందన్న దశలో తుఫానుతో రైతు ఆశలు నీరుగారిపోయాయన్నారు. రైతాంగం ఆవేదన తీర్చలేనిదని వెంటనే వ్యవసాయ,రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో నీట మునిగిన,పడిపోయిన పంట పొలాలను పరిశీలించి సర్వేనెంబర్ వారిగా,రైతుల వారీగా పేర్లను నమోదుచేసి,నివేదికలను ప్రభుత్వానికి పంపాలని కోరారు. ప్రభుత్వం ఎకరాకు 35 వేలు నష్టపరిహారం చెల్లించాలని, ఇటీవల కురిసిన వర్షాలకు నష్టపోయిన రైతాంగానికి,జిల్లాలో ఇప్పటికే




అనేక ప్రాంతాల్లో ఐకెపి కేంద్రాలలో తడిసి ముద్దవుతున్న ధాన్యాన్ని పూర్తిగా ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.పంట పొలాలను పరిశీలించిన వారిలో కౌలు రైతుల రాష్ట్ర కమిటీ సభ్యులు దుర్గి బ్రహ్మం, వ్యవసాయ కార్మిక సంఘ జిల్లా ఉపాధ్యక్షులు హుస్సేన్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు శీలం శ్రీను,రైతు సంఘం జిల్లా నాయకులు రేపాకుల మురళీ,జిఎంపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు పాశం వెంకటనారాయణ,రైతు సంగం నాయకులు చిన్నం వీరమల్లు, రేపాకుల వీరస్వామి, నకినబోయిన శంభయ్య, కుక్కడపు వెంకన్న, కుక్కడపు గోవిందు, నకినబోయిన కోటేశ్వరరావు,పంగా వెంకటి,గుగ్గిళ్ళ నరసింహారావు,మునిని శంభయ్య,రైతులు బొమ్మగాని సైదులు, సామల లక్ష్మారెడ్డి, నకినబోయిన శంకర్ తదితరులు. పాల్గొన్నారు

# ప్రతిభ కనబర్చిన గడ్డిపల్లి హార్టికల్చర్ విద్యార్థులు

గరిడేపల్లి అక్టోబర్ 29 (నిజం చెపుతాం) శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వ విద్యాలయం, ములుగు లో నిన్న నిర్వహించిన బి ఎస్సీ హార్టికల్చర్ కౌన్సిల్ లో డా . గంటా గోపాల్ రెడ్డి హార్టికల్చర్ విద్యార్థులు 18 సీట్లు సాధించారని కళాశాల సెక్రటరీ డా.ఏం స్నేహలత తెలియజేశారు. ఈ ప్రవేశ పరీక్ష హార్టీ-సెట్ 2025 లో సీట్లు పొందిన విద్యార్థులు మొదటి మరియు రెండవ ర్యాంక్ తో పాటు మొదటి పది ర్యాంక్ లో 7 సీట్స డాక్టర్ ఘంట గోపాల్ రెడ్డి హార్టికల్చర్ పాలిటెక్నిక్ విద్యార్థులు సాధించారు. యూనివర్సిటీ లో మొత్తం 34 సీట్లు ఉండగా 18 సీట్లు ఈ పాలిటెక్నిక్ గడ్డిపల్లి కళాశాలకు రావడం ముఖ్య విశేషం.







మొదటి ర్యాంకు గా కుమారి దాసరి హన్సిక మాదాపురం గ్రామం పి ఏ పల్లి మండలం నల్గొండ జిల్లా, రెండవ ర్యాంకు గా కుమారీ వెంపటి ఉన్మిత సూర్యాపేట లోకల్, మూడోవ ర్యాంక్ గా కుమారి తురక చంద్రిక అవంతిపురం గ్రామం మిర్యాలగూడ నల్గొండ జిల్లా మరియు ఈ విద్యార్థులు రాజేంద్ర నగర్, హైద్రాబాద్ లో, మోజెర్ల, వనపర్తి జిల్లా, మరియు మల్యాలా, మహాబుబాబాద్ జిల్లా లో ఉన్న ఉద్యాన కళాశాలలో సీట్లు సాధించారు. ఈ ఉద్యాన కళాశాలలో ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను కళాశాల ఛైర్మెన్, డా. ఎం.నరసింహ రెడ్డి, డైరెక్టర్స్, ప్రిన్సిపల్ మరియు కళాశాల సిబంది అభినందించారు.

# వర్షం భీభత్సానికి పడిపోయిన చెట్లు...తెగిపడ్డ రోడ్డు





పాలకవీడు అక్టోబర్ 29 నిజం చెపుతా%శీ%న్యూస్ సూర్యాపేట జిల్లా పాలకుడు మండలంలోని చింతవాగు బ్రిడ్జి వర్షం ధాటికి పొంగిపొర్లగా,,, మండల తాసిల్దారు మరియు స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ చింతవాగులు పరిశీలించినారు మరియు తెలంగాణ ప్రఖ్యాత దర్గా జాన పహడ్ వద్ద చెట్లు కూలిపోగా జెసిబి ద్వారా తొలగించినారు గత 24 గంటలు గా పాలకవీరు మండల వ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా వర్షాలు కురియడంకు పంటలన్నీ నీట మునిగి పోగా రోడ్లన్నీ ధ్వంసం అయ్యాయి... ముఖ్యంగా రైతాంగం కన్నీరు అవుతున్నారు తక్షణమే వ్యవసాయ అధికారులు పంట నష్టాన్ని అంచనావేసి ఎగరానికి 20వేల రూపాయల నష్టపరిహారం అందించాలని, వచ్చే వేసవికి ఉచితంగా విత్తనాలు ఇరువులు సరఫరా చేయాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ధూళి వచ్చే వేసవికి ఉచితంగా విత్తనాలు ఎరువులు సరఫరా చేయాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ధూళిపాళ ధనుంజయ నాయుడు మండల సిపిఐ కార్యదర్శి ముళ్ళ జానయ్య ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకల రాజు శ్రీను బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమ్రరాజు వెంకట్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

# భారీ వర్షాలకు రోడ్డుపై పడ్డ భారీ వృక్షం

హుజూర్నగర్ మండలం అక్టోబర్ 29 నిజం చెపుతాం న్యూస్ రూరల్ హుజూర్నగర్ మండలం వేపల సింగారం గ్రామంలో ఈరోజు కురిసిన భారీ వర్షాలకు మిట్ట గూడెం వాటర్ ట్యాంకు దగ్గర ఆర్ అండ్ బి రోడ్డుకి అడ్డంగా చెట్టు పడింది రెవిన్యూ సిబ్బంది గ్రామపంచాయతీ సిబ్బంది అప్రమత్తమై ఆర్ఐ శ్రీనివాస్ పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్ వారి సిబ్బందిని వెంటనే స్పందించి ఆర్ అండ్ బి రోడ్డుకి ట్రాఫిక్ జామ్ కాకుండా ఆ చెట్టును తొలగించి ట్రాఫిక్ క్లియర్ చేసినారు అలాగే ఆర్ఐ శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ మూడు రోజులు బారి నుండి అతి భారీ వర్షాలు ఉన్నందువల్ల ప్రజలు పిల్లలను బయటికి వెళ్లకుండా జాగ్రత్తగా చూసుకోవాలని అత్యవసరం అయితే తప్ప బయటకి రా



వద్దని హెచ్చరించినారు ఇది కార్యక్రమంలో గ్రామ పంచాయతీ బిల్ కలెక్టర్ మంగమ్మ రాంబాబు రెడ్డి స్వామి సిబ్బంది పాల్గొన్నారు

# పంట నష్టపోయిన రైతులకు వెంటనే నష్టపరిహారం అందించాలి

**-సిపిఎం డిమాండ్**

గరిడేపల్లి అక్టోబర్ 29 (నిజం చెబుతాం బుధవారం రోజు సుభాష్ నగర్ లక్ష్మీపురం అబ్బిరెడ్డిగూడెం గ్రామాల్లో పొలాలను పరిశీలించిన సిపిఎం మండల కార్యదర్శి కె యాకూబ్ మాట్లాడుతూ ప్రతి ఖరీఫ్ రబీ సీజన్లో రైతులకు అనేక కష్టాలు వస్తున్నాయని యాకూబ్ అన్నారు. ప్రతి ఏటా అధిక శాతం వర్షాలు రావడంతో పంటలకు అపార నష్టం కలుగుతుందని అన్నదాతలు కోలుకోలేని పరిస్థితిని ఎదుర్కొంటున్నారని అన్నారు. మరోవైపు పంట నష్టం జరిగినప్పుడు పూర్తిస్థాయిలో పరిహారం రైతులకు అందక చానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఎన్నికల ముందు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను రాజులు చేయడమే తమ లక్ష్యం అంటూ తమ రైతు ప్రభుత్వాలు అని చెప్పుకునే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మాటలకే పరిమితమైనయని అన్నారు. దుక్కి దున్నే దగ్గర నుండి పంటను అమ్ముకునే వరకు భారమంతా రైతులపైనే పడుతుందని పాలకులు మాటలకు చేతలకు పొంతన లేకుండా పోతున్నాయని యాకోబు అన్నారు. మొన్నటిదాకా ఎరువులు అందక సరైన సమయంలో ఎరువులు చల్లలేక ప్రైవేట్ వ్యక్తుల దగ్గర అధిక రేట్లకు యూరియానుకొని నష్టపోయినరని ఇప్పుడు అతివృష్టి వల్ల ఈ గాలి వానకి వరి పంట మొత్తం నేలకొరకటం మూలాన రైతులు తీవ్రమైన నష్టం ఎదుర్కొంటున్నారని యాకూబ్ అన్నారు. రైతన్నలు ఆరుగాలం



కష్టం చేసి పండించిన పంటను అమ్ముకోవటానికి దళారుల వద్దకు పోవాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయని అన్నారు. వెంటనే వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి 50వేల రూపాయల చొప్పున నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రబీ సీజన్ కొరకు విత్తనాలు, ఎరువులు, పురుగుమందులను ప్రభుత్వమే అందించి, రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అబ్బిరెడ్డిగూడెం గ్రామ నాయకులు ఎం వీరస్వామి, కొనతం వెంకట్రెడ్డి, తండా వెంకన్న, పెండెం సోమయ్య, బుల్లెద్దు వెంకన్న, ఎడవల్లి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సి.ఎం నివాసంలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల సందర్భంగా ప్రత్యేక సమావేశం..

**- పాల్గొన్న యలమంచి ఉదయ్ కిరణ్ ..**

శేరిలింగంపల్లి, అక్టోబర్ 29 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల సందర్భంగా నగరంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రధాన కమ్మ సంఘం నాయకుల సమావేశం ను ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి నివాసంలో బుధవారం ఏర్పాటు చేసిన సందర్భంగా మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ, యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, ఛైర్మన్ యలమంచి ఉదయ్ కిరణ్ , కరివేద వెంకటేశ్వరరావు తో కలిసి, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి ని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సమావేశం, ప్రజా సంక్షేమం పట్ల దృఢమైన కట్టుబాటుతో కూడిన నాయకత్వం, దృష్టి , ప్రేరణాత్మక క్షణంగా నిలిచింది అని ఉదయ్ కిరణ్ తెలిపారు. సమావేశంలో, అమీర్‌పేట్ మైత్రి వనంలో మాజీ ముఖ్యమంత్రి ఎన్.టి. రామారావు విగ్రహ ప్రతిష్ట, నామినేటెడ్ పదవుల్లో తగిన గుర్తింపు, ప్రాతినిధ్యం కల్పించాలన్న అంశాలపై చర్చ జరిగింది.అదే సందర్భంలో, జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ, పార్టీ నేతృత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వర్ రావు , పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి , ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ , ఎమ్మెల్యే అరికేపూడి గాంధీ , కూకట్‌పల్లి ఇంచార్జ్ బండి రమేశ్ , చలసాని వెంకటేశ్వరావు,టీపీసీసీ జనరల్ సెక్రటరీ పృథ్వి చౌదరి, సీనియర్ నాయకులు మువ్వ సత్యనారాయణ,కమ్మ సంఘం ప్రతినిధులు బొడ్డు రవిశంకర్,ప్రసాద్,కలగరా శ్రీను,కండెపనేని రత్నాకర్ వివిధ కార్పొరేషన్ చైర్మన్‌లు, ప్రముఖ సామాజిక నాయకులు పాల్గొన్నారు.



# అంత చిన్న విషయానికే..ఇంత దారుణమా.. అసలు ఏం జరిగింది

ఇచ్చోడ అక్టోబర్ 29,(నిజం చెపుతాం): సోనాల మండల కేంద్రం లో ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారున్ని ఆ ఇల్లు నిర్మిస్తున్న కాంట్రాక్టర్ తీవ్రంగా అవమానించారు. తనకు రావాల్సిన డబ్బులు ఇవ్వడం లేదని ఏకంగా చెట్టుకు కట్టేసి దాడికి దిగాడు. స్థానికుల సమాచారంతో ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ఇద్దరినీ అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం అదిలాబాద్ జిల్లా సోనాల మండలంలోని కోట (కే)గ్రామానికి చెందిన మారుతి అనే వ్యక్తికి ఇటీవలే ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ పథకం కింద ఇల్లు మంజూరు అయింది. దీంతో మారుతి ఇంటి నిర్మాణ బాధ్యతను సత్యనారాయణ అనే కాంట్రాక్టర్కు అప్పగించాడు. దీంతో సత్యనారాయణ ఇంటి పనులు మొదలు పెట్టాడు. అయితే నిర్మాణ పనులకు సంబంధించిన ప్రభుత్వం ఇటీవల మారుతికి రూపాయిలు లక్షలు మంజూరు చేసింది. అయితే బిల్లు వచ్చిన తనకు ఇవ్వకపోవడంతో కాంట్రాక్టర్ మంగళవారం మారుతి దగ్గరకు వెళ్లి ప్రశ్నించాడు. దీంతో ఇరువురి మధ్య వాగ్వానం నెలకొంది. ఈ క్రమంలో చచ్చిపోయిన కాంట్రాక్టర్ మారుతిని చెట్టుకు కట్టేసి డబ్బుల కోసం అరగంట పాటున దేశాడు. అడ్డుకునేందుకు స్థానికులు ఎంత ప్రయత్నించినా ఆ కాంట్రాక్టర్ వినలేదు. దీంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు లబ్ధిదారులు మారితోపాటు కాంట్రాక్టర్ ను అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు ఘటన పై విచారణ చేపడుతున్నారు.

# కుటుంబంలో ఒకరిగా మారిన కాకి... నల్గొండ జిల్లాలో ఆసక్తికర ఘటన

మనిషికి, పక్షులకు మధ్య ఉండే అనుబంధాన్ని చాటిచెప్పే ఓ ఆసక్తికర ఘటన నల్గొండ జిల్లాలో వెలుగుచూసింది. ఓ కాకి అనారోగ్యం పాలవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెంది, దానిని వెటర్నరీ ఆసుపత్రికి తీసుకెళ్లి చికిత్స చేయించారు. ఈ వింత సంఘటన దేవరకొండ పట్టణంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. దేవరకొండ పట్టణానికి చెందిన షేక్ యూసుఫ్, సాఫియా దంపతుల కుటుంబంతో గత ఏడాదిగా ఓ కాకి కలిసి ఉంటోంది.అది ప్రతిరోజూ ఉదయాన్నే వారి ఇంటికి వస్తుంది. సాయంత్రం వరకు కుటుంబ సభ్యులతోనే కలిసిమెలిసి తిరుగుతూ ఉంటుంది. దీంతో ఆ కుటుంబం కూడా ఆ కాకిని తమలో ఒకరిగా

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# కర్నూల్ బస్సు ప్రమాదం బాధాకరం

**- ప్రొటెక్షన్ కౌన్సిల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ డి. ఓంప్రకాష్**



సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి 29(నిజం చెపుతాం)కర్నూల్ జిల్లాలో జరిగిన దుర్ఘటనాత్మక బస్సు రోడ్డు ప్రమాదం హృదయవిదారకంగా మారిందని ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు డాక్టర్ డి. ఓంప్రకాష్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు.ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, వారి కుటుంబ సభ్యులు ఈ విషాదాన్ని తట్టుకునే ధైర్యాన్ని దేవుడు ప్రసాదించాలని ఆయన ప్రార్థించారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఈ ఘటన రాష్ట్రవ్యాప్తంగా విషాదాన్ని నింపిందని, భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని డాక్టర్ ఓంప్రకాష్ కోరారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో తెలంగాణ రాష్ట్ర ఓబిసి కన్వీనర్ గరిక సుధాకర్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 29 నిజం చెపుతాంజూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు ఓటు వేయాలని ఎర్రగడ్డ డివిజన్లో గరక సుధాకర్ ఆధ్వర్యంలో ఇంటింటికి ప్రచారం చేస్తూ కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ కుమార్ యాదవ్ ను భారీ మెజారిటీ తోని గెలిపించాలని ప్రచారం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గరిక సుధాకర్ కొండ స్వామి డి దయానంద్ బండ వినేష్ కొంగల శ్రీధర్ ఏరువా అశోక్ వినయ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



# జూబ్లీహిల్స్‌లో నవీన్ యాదవ్ గెలుపు ఖాయం






**- బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లో భారీగా చేరికలు**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 29 నిజం చెపుతాం మంత్రి పొంగులేటి సమక్షంలో 200లకు పైగా గంగపుత్ర కుటుంబాలు చేరిక జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు ఖాయమని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు ఎవరెన్ని తప్పుడు ప్రచారాలు చేసినా జూబ్లీహిల్స్ లో గెలుపు కాంగ్రెస్ దే అన్నారు బుధవారం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రెహ్మత్ నగర్ డివిజన్ కార్మిక బస్తీలలో నవీన్ యాదవ్ గెలుపు కోసం విస్తృతంగా ప్రచారం చేశారు ఈ సందర్భంగా 200లకు పైగా గంగపుత్ర కుటుంబాలు బి ఆర్ ఎస్ నుండి కాంగ్రెస్ లో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో చేరాయికార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి వజ్రేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

# " మొంథా తుఫాన్" నేపథ్యంలో అప్రమత్తంగా ఉండండి

**- ప్రజలకు తుంగతుర్తి రవి విజ్ఞప్తి**






మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 29 నిజం చెపుతాం బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా ఏర్పడిన మొంథా తుఫాన్ వల్ల గత కొద్ది రోజులుగా నిరంత రాయంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అత్యవసర పరిస్థితిలో మాత్రమే ఇండ్ల నుండి బయటకు రావాలని వృద్ధులు చిన్నపిల్లల పట్ల మరింత జాగ్రత్తగా ఉండాలని పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు అదేవిధంగా ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో రెడ్ అలర్ట్ ప్రకటించిన నేపథ్యంలో పిల్లలను పాఠశాలలకు పంపకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని విద్యుత్ స్తంభాల పరిసరాల ప్రాంతాల్లో ప్రజలు వాహనదారులు మరింత జాగ్రత్తగా ఉండాలని తుంగతుర్తి విజ్ఞప్తి చేస్తున్నారు దిశ ను మార్చుకొని ఆంధ్రను వదిలి తెలంగాణ వైపు పయనిస్తున్న మెంత తుఫాను భద్రాచలం నుండి 50 కిలోమీటర్లు ఖమ్మం నుండి 110 కిలోమీటర్ల దూరంలో తుఫాను కేంద్రీకృతమై ఉన్నదని వాతావరణ శాఖ హెచ్చరిక ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తుంగతుర్తి రవి అన్నారు

# కారు గుర్తుపై ఓటు వేసి గోపన్న ఆశయాన్ని నిలబెట్టండి





**- సునీత గోపీనాథ్**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 29 నిజం చెపుతా%శీ%భారీ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ప్రచారంలో పాల్గొన్న జూబ్లీహిల్స్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సునీత గోపీనాథ్ జూబ్లీహిల్స్ నియోజక వర్గం ఎల్లారెడ్డి గూడ బూతు నెంబర్ 294 295,296 లో భారీ వర్షాన్ని సైతం లెక్క చేయకుండా కారు గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాల్సిందిగా సునీత గోపీనాథ్ ఓటు అభ్యర్థన చేస్తూ ప్రచారం కొనసాగించారు వారితోపాటు ఇన్చార్జీలు మాజీ మంత్రివర్యులు ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ సోమాజిగూడ మాజీ కార్పొరేటర్ మహేష్ యాదవ్ సోమాజిగూడ బిఆర్ఎస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు.

# సాకేత్ కాలనీ అభివృద్ధి కి అన్ని విధాలా కృషి చేస్తా

**- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 29 నిజం చెపుతాం సాకేత్ కాలనీ అభివృద్ధి కి అన్ని విధాలా కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు బుధ వారం కాప్రా డివిజన్ పరిధిలోని సాకేత్ కాలనీ లో రోడ్డు నీ అలాగే స్టీమ్ వాటర్ డ్రైన్ నీ 44 లక్ష రూపాయల నిధులతో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు భైరీ నవీన్ గౌడ్ సాకేత్ కాలనీ అధ్యక్షులు జివిస్‌రావు, జాయింట్ సెక్రటరీ రవీందర్‌రావు కోశాధికారి చంద్రశేఖర్ రాజేశ్వర్‌రావు నిరంజన్‌రావు జగన్ నాథ రావు శ్రీనివాసరావు సాకేత్ స్వర్ణ అధ్యక్షులు సురేందర్‌రెడ్డి కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు



# కన్నడ రత్న పునీత్ రాజ్‌కుమార్ సేవలు చిరస్మరణీయం



సంగా రెడ్డి నారాయణ ఖేడ్ నియోజకవర్గం అక్టోబర్ (29) నిజం చెపుతాం కన్నడ రత్న పునీత్ రాజ్‌కుమార్ సేవలు చిరస్మరణీయమనిసంగారెడ్డి జిల్లా ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ డి. ఓం ప్రకాష్ అన్నారు. ఆయన ఆధ్వర్యంలో కన్నడ రత్న పునీత్ రాజ్‌కుమార్ వర్ధంతి పురస్కరించుకొని బుధవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ డి. ఓం ప్రకాష్ గారు మాట్లాడుతూ..పునీత్ రాజ్‌కుమార్ గారు సినిమా రంగంలో మాత్రమే కాదు, సేవా రంగంలోనూ అగ్రగామిగా నిలిచారు. పేదల కోసం అనాథాశ్రమాలు, ఉచిత విద్యా గురుకుల పాఠశాలలను స్థాపించడం ద్వారా ఆయన చేసిన సేవలు మరువలేనిదన్నారు. మరణానంతరం తన కళ్ళను దానం చేసి సమాజానికి మార్గదర్శకుడిగా నిలిచారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సురేష్ గౌడ్, ఖైసార్, సుధాకర్, నవీన్, వివేకానంద స్వామి తదితరులు పాల్గొన్నారు.

# మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్ ను కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్అక్టోబర్ 29 నిజం చెపుతాం హనుమాన్ ఆలయం ఉప్పల్ భాగాయత్ వెనుక మంజూరైన ఎస్ టీ పీ ప్లాంట్ స్థానాన్ని మార్చమని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్ ను మర్యాద పూర్వకంగా కలిసి వినతపత్రం అందజేశారు ఉప్పల్ భాగయత్‌లోని హనుమాన్ ఆలయం సమీపంలో హైదరాబాద్‌లోని హెచ్ ఎం డబ్ల్యు ఎస్ %ఒ% ఎస్ బి మంజూరు చేసిన మురుగునీటి శుద్ధి కర్మాగారం ( ఎస్ టి పి ) నిర్మాణంపై నాలుగు కాలనీలు 1 కూర్మా నగర్ 2 ఉప్పల్ హిల్స్ 3 లక్ష్మీ నరసింహ నగర్ 4. సమదాన్ సొసైటీ నివాసితులు తీవ్రమైన అభ్యంతరాలను వ్యక్తం చేస్తూ అలాగే ఈ నాలుగు కాలనీలకు ఈ ప్రదేశం దగ్గరగా ఉంది ఇక్కడ 1997 నుండి దాదాపు 2,000 కుటుంబాలు నివసిస్తున్నాయి. ఈ నివాస ఉండడంఎస్ టి పి ఏర్పాటు వల్ల దుర్వాసన వస్తుందని, బ్యాక్టీరియా వ్యాప్తి చెందుతుందని, గాలి పర్యావరణ కాలుష్యం సంభవిస్తుందని తద్వారా నివాసితుల ఆరోగ్యం శ్రేయస్సుపై ప్రభావం చూపు తుందని నివాసితులు ఆందోళన వ్యక్తం చేశారు పైన పేర్కొన్న విషయాలను దృష్టిలో ఉంచుకుని, ప్రతిపాదిత ఎస్ టీ పీ స్థానాన్ని పునఃపరిశీలించి, నివాసితుల అసౌకర్యాన్ని నివారించడానికి వారి ఆరోగ్యం శ్రేయస్సును కాపాడటానికి దానిని ప్రత్యామ్నాయ నాన్–రెసిడెన్షియల్ ప్రాంతానికి మార్చమని నేను హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై %ఒ% సీవరేజ్ బోర్డ్ ( హెచ్ ఎం డబ్ల్యు ఎస్ %ఒ% ఎస్ బి ) మేనేజింగ్ డైరెక్టర్ తో మాట్లాడు తాను అని ఎంపీ ఈటల రాజేందర్ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి హామీ ఇచ్చారుఈ విషయంలో వీలైనంత త్వరగా అవసరమైన చర్యలు తీసుకోవాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా మారిన ట్రాన్స్ఫారంబుడ్డిని పట్టించుకోని అధికారులు

కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలం నిజం న్యూస్ అక్టోబర్29 నిజాంసాగర్ మండల కేంద్రంలో నర్సింగ్ రావు పల్లి చౌరస్తాలో ఓ ట్రాన్స్ఫారం బుడ్డి ప్రమాదకరంగా ట్రాన్స్ఫారం చుట్టూ ముళ్ళ పొదలు చెట్లు ట్రాన్స్ఫారం కనబడకుండా పశువులకు మనుషులకు గానీ కంటికి కనబడకుండా ట్రాన్స్ఫారం చుట్టూ అల్లుకపోయిన పొదలు పలుమార్లు విద్యుత్ అధికారులకు చెప్పిన పట్టించుకోవడంలేదని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా అధికారులు సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు



# మట్టి మిద్దె కూలి మహిళకు గాయాలు.



నారాయణపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 29 ( నిజం చెపుతాం) నారాయణపేట పట్టణం హాజీ ఖాన్ పెట్ వీధిలో మట్టి మిద్దె కూలి ఒక గాయపడింది. మంగళవారం అర్ధరాత్రి కురిసిన వర్షానికి మట్టి మిద్దె కూలిన సంఘటనలో చింతామణి అనే మహిళ తీవ్రంగా గాయపడింది. ఇల్లు కూలిన శబ్దం వినగానే చుట్టుపక్కల వారు వచ్చి చూడగా చింతామణి ఇల్లు కూలి ప్రమాదానికి గురైందని గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. టౌన్ ఎస్సై వెంకటేశ్వర్లు సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకొని మహిళను బయటకు తీసి హుటా హుటిన జిల్లా ఆసుపత్రికి తరలించారు. రాత్రి కురిసిన తుఫాను వర్షానికి మిద్దె కూలిందని, అరగంట శ్రమించి మహిళను కాపాడినట్లు ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు. ఎస్సై వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకుని మహిళా ప్రాణాలను కాపాడడం అట్లా పలువురు ఎస్ఐకి అభినందనలు తెలిపారు.

# పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి

**- తపస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవత్ సురేష్**

నారాయణపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 29( నిజం చెపుతాం)అనేక రోజులుగా ఎదురు చూస్తున్న పిఆర్సి కమిటీని వెంటనే ఏర్పాటు చేయాలని, పెండింగ్ బిల్లును వెంటనే విడుదల చేయాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవత్ సురేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లికార్జున్ డిమాండ్ చేశారు.బుధవారం జాజాపూర్ ఉన్నత పాఠశాలలో జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ అధికారంలోకొచ్చిన వెంటనే అన్ని సమస్యలు పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చిన ప్రస్తుత ప్రభుత్వం అన్ని పెండింగ్ లో పెట్టడం శోచనీయమని వాపోయారు.టెట్ నుండి 2010కి ముందు నీ అమ్మకం పొందిన ఉపాధ్యాయులకు మినహాయింపు ఇవ్వాలని కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ను కలిసి విన్నవిస్తామని అన్నారు. నారాయణపేట జిల్లాలో ఉపాధ్యాయ ఖాళీలు అధికంగా ఉన్నందున వారి స్థానంలో ప్రత్యేకమైన వాలంటీర్లను వెంటనే నియమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు భారతి, జిల్లా సైన్స్ అధికారి భాను ప్రకాష్,జిల్లా ఉపాధ్యక్షులు రమేష్ జిల్లా కార్యదర్శి రవికుమార్,నారాయణపేట మండల అధ్యక్ష కార్యదర్శులు విశ్వనాథరెడ్డి, చిన్న నరసింహులు, ధన్వాడ అధ్యక్షులు సురేష్ బాబు, పాఠశాల ఉపాధ్యాయ బృందం అనురాధ, మంగళ, ప్రతాప్,బాలకృష్ణ, శిరీష, శ్రీదేవి, శశిరేఖ, వెంకటేష్ ,తదితరులు పాల్గొన్నారు.



# మొందా తుఫానుతో.. అన్నదాతల్లో వణుకు

యాదగిరిగుట్ట,అక్టోబర్29(నిజంచెపుతాం) మొందా తుఫాన్ ప్రభావంతో యాదగిరిగుట్ట మండలంలో రైతులు ఆందోళనకు గురవుతున్నారు. ఇప్పటికే వరి కోతలు ప్రారంభమై కొనుగోలు కేంద్రాల్లో విక్రయించడానికి సిద్ధంగా ఉన్నారు. ఈ క్రమంలో తుఫాను ప్రభావంతో కల్లాల వద్ద ఆరబెట్టుకున్న ధాన్యం తడసి పోతుందేమోనని రైతులు ఆందోళన చెందుతున్నారు. ధాన్యం తడవకుండా ఉండడానికి టార్పల్లిన్లు కప్పుకున్నారు. కొనుగోలు కేంద్రాలను అధికారులు పర్యవేక్షించి రైతులకు తగు సూచనలు చేస్తున్నారు.



# శాలిగౌరారం -ఊట్కూరు ప్రధాన రహదారిపై ఉధృతంగా ప్రవహిస్తున్న వాగు.

**- ప్రమాదాలు జరగకుండా రోడ్డుపై కంపవేయించిన తహసిల్దార్.**



శాలిగౌరారం, అక్టోబర్ 29, ( నిజం చెపుతాం ):మండల వ్యాప్తంగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా ఏలాంటి ప్రాణ,ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోని అప్రమత్తంగా ఉండాలని శాలిగౌరారం తహసీల్దార్ బిట్ల వరప్రసాద్ అన్నారు.బుధవారం పరిధిలోని శాలిగౌరారం-ఉట్కూరు గ్రామాల మధ్య గల లోలెవెల్ బ్రిడ్జిని స్థానిక ఎంపిడివో జ్యోతి లక్ష్మి తో కలిసి సందర్శించారు.వాగు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో అటువైపు ఎవరు వెళ్లకుండా స్థానిక అధికారుల తో ముళ్ల కంప వేయించారు.అనంతరం స్థానిక కేజీబివి ని సందర్శించి వర్షానికి విద్యార్థిని లు ఇబ్బందులు పడకుండా కేజీబివి పరిసరాల ను పరిశు భ్రంగా ఉంచాలని ఎస్ వో నాగరాణి కి సూచించారు.సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా నిల్వ ఉన్న నీటిని,నీటి తొట్లను ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని,డెంగ్యూ మలేరియా వంటి వ్యాధి సోకకుండా గోరువెచ్చని నీరు ని విద్యార్థిని లకు అందుబాటులో లో ఉంచాలని సూచించారు.అనంతరం పలు గ్రామాలలో ఐకేపి సెంటర్లను సందర్శించి ధాన్యం తడవకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని రైతులకు సూచించారు.తహసీల్దార్ వెంట ఎంపిడివో జ్యోతి లక్ష్మి,ఆర్ఐ అజారుద్దీన్, ఎం ఆర్ ఐ రఫీ తదితరులు ఈ కార్యక్రమంలో ఉన్నారు.

# భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- జలమయం అయిన రోడ్లు, వంతెనలు, వాగులు దాటే ప్రయత్నం చేయవద్దు**
**- అత్యవసర సమయాల్లో డయల్ 100, 1077**
**%-% మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ ఐపీస్**



మహబూబాబాద్, అక్టోబర్, 29, క్రైమ్ రిపోర్టర్ (నిజం న్యూస్) జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సూచించారు. గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల వాగులు, వంతెనలు ఉధృతంగా ప్రవహిస్తున్న నేపథ్యంలో ఎవరూ నీట మునిగిన రోడ్లు, వంతెనలు, వాగులు దాటే ప్రయత్నం చేయవద్దని హెచ్చరించారు అలాగే చేపల వేటకు వెళ్లరాదని, పశువుల కాపర్లు చెరువులు, వాగులు దాటకూడదని, యువకులు సెల్ఫీల కోసం నీటి ప్రవాహం వద్దకు వెళ్లరాదని సూచించారు వాతావరణ శాఖ హెచ్చరికల మేరకు రాబోయే రోజుల్లో కూడా వర్షాలు కొనసాగే అవకాశం ఉ న్నందున తల్లిదండ్రులు పిల్లలు బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100 లేదా టోల్ ఫ్రీ నంబర్ 1077 కు సమాచారం అందించాలని సూచించారు జిల్లాలోని చెరువులు, వాగులు వద్ద పోలీసు పెట్రోలింగ్‌ను పెంచి ప్రజల్లో అప్రమత్తత కల్పించేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ప్రమాదాలు జరగకుండా వంతెనలు, చప్టల వద్ద బారికేడ్లు ఏర్పాటు చేయాలని సంబంధిత పోలీస్ అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారుఅలాగే ఎగువ ప్రాంతాల్లో వర్షాలు కొనసాగుతున్నందున వరద ఉధృతి పెరిగే అవకాశం ఉన్నదని, అధికారులు మరియు ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# అకాల వర్షాలతో రైతులకు నష్టం ఆదుకోవాలని బీఆర్ఎస్ పార్టీ డిమాండ్

**మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పాటి సుధాకర్ రెడ్డి**



భూదాన్ పోచంపల్లి,అక్టోబర్ 29, (నిజం చెపుతాం):-గత రెండు రోజులుగా తెలంగాణ రాష్ట్రంలో కురుస్తున్న అకాల వర్షాల కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని,ముఖ్యంగా భూదాన్ పోచంపల్లి మండల రైతుల పంటలు నీటిపాలయ్యాయని బీఆర్ఎస్ పార్టీ ఆందోళన వ్యక్తం చేసింది.చేతికొచ్చిన పంట నేలపాలు కావడంతో అన్నదాతలు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు,పాటి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ..వర్షాల వల్ల కలిగిన పంట నష్టంపై ప్రభుత్వాన్ని తీవ్రంగా డిమాండ్ చేశారు.రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన పంటలు,కళ్ల ముందు కోతకు సిద్ధంగా ఉన్న వరి ధాన్యం..ఈ అకాల వర్షాల ధాటికి నేలపాలవుతున్నాయి.వరి కోసి కుప్పలు నూర్చిన రైతుల వద్దు కూడా వర్షపు నీటిలో కొట్టుకుపోతున్నాయి.చేతి కాడికి వచ్చిన ముద్ద జారిపోయినట్టు రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది.ఈ వర్షం కారణంగా రైతులకు కోలుకోలేని దెబ్బ తగిలింది.అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.పంట నష్టపోయిన రైతులను తక్షణమే ప్రభుత్వం ఆదుకోవాలని,ఈ విషయంలో తక్షణ చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ తరపున పాటి సుధాకర్ రెడ్డి డిమాండ్ చేశారు..

# భారీ వర్షాల నేపథ్యంలో బయటికి ఎవరు రావద్దు

**- జలమయం అయిన రోడ్లు, వంతెనలు, వాగులు దాటే ప్రయత్నం చేయవద్దు**
**- అత్యవసర సమయాల్లో డయల్ 7995074803**
**- మహబూబాబాద్ తాసిల్దార్ అండ్ (ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ )చంద్ర రాజేశ్వరరావు**




మహబూబాబాద్, అక్టోబర్, 29, టౌన్ రిపోర్టర్(నిజం న్యూస్)జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల వాగులు, వంతెనలు ఉధృతంగా ప్రవహిస్తున్న నేపథ్యంలో ఎవరూ నీట మునిగిన రోడ్లు, వంతెనలు, వాగులు దాటే ప్రయత్నం చేయవద్దని హెచ్చరించారు.అలాగే చేపల వేటకు వెళ్లరాదని, పశువుల కాపర్లు చెరువులు, వాగులు దాటకూడదని, యువకులు సెల్ఫీల కోసం నీటి ప్రవాహం వద్దకు వెళ్లరాదని సూచించారు వాతావరణ శాఖ హెచ్చరికల మేరకు రాబోయే రోజుల్లో కూడా వర్షాలు కొనసాగే అవకాశం ఉ న్నందున తల్లిదండ్రులు పిల్లలు బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100 లేదా టోల్ ఫ్రీ నంబర్ 1077, 7995074803కు సమాచారం అందించాలని సూచించారు అలాగే ఎగువ ప్రాంతాల్లో వర్షాలు కొనసాగుతున్నందున వరద ఉధృతి పెరిగే అవకాశం ఉన్నదని, ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# గోపరాజుపల్లి మార్కెట్ లో తడిసి ముద్దయిన ధాన్యం



వలిగొండ అక్టోబర్ 29 (నిజం చెపుతాం) మండల పరిధిలోని గోపరాజుపల్లి వ్యవసాయ మార్కెట్లో రైతులు వరి ధాన్యాన్ని మార్కెట్లో పోసి నెల రోజులు కావస్తున్నప్పటికీ నేటి వరకు ప్రభుత్వం కొనుగోలు చేయకపోవడంతో భారీ వర్షాల నేపథ్యంలో ధాన్యం మొత్తం తడిసి ముద్దయింది. రైతన్నలు బుధవారం భారీ వర్షం వస్తున్నప్పటికీ మార్కెట్లో తడిసిన ధాన్యాన్ని చూస్తూ లబోదిబోమంటూ కన్నీరు పెట్టారు. ప్రభుత్వం తడిసిన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు ప్రారంభించాలని రైతులు కోరారు.

## ఆలేరు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన ఆర్డీవో ఎం.కృష్ణారెడ్డి





ఆలేరు, అక్టోబర్ 29 (నిజం చెపుతాం) భారీ వర్షాలు,తుఫాన్ ప్రభావంతో ఆలేరు మార్కెట్ యార్డులోని ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద నీరు నిలిచిన నేపథ్యంలో భువనగిరి రెవెన్యూ డివిజనల్ అధికారి ఎం.కృష్ణారెడ్డి బుధవారం కేంద్రాన్ని ప్రత్యక్షంగా సందర్శించి పరిస్థితిని పరిశీలించారు.సందర్శన సందర్భంగా ఆర్డీవో స్థానిక అధికారులతో మాట్లాడి లోతట్టు ప్రాంతాలలో నిల్వ ఉన్న వర్షపు నీటిని జెసిబి సహాయంతో బయటకు పంపించేలా తక్షణ చర్యలు తీసుకున్నారు.సుమారు నలుగురు రైతుల ధాన్యం నీటిలో తడవడంతో,ఆ ధాన్యం సురక్షితంగా ఉంచే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఆర్డీవో కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాలు కొనసాగుతున్నందున రైతులు ఎట్టి పరిస్థితుల్లోనూ వరి కోతలు చేపట్టకూడదు,వర్షాలు తగ్గిన తరువాత మాత్రమే కోతలు ప్రారంభించాలని రైతులకు సూచించారు.అలాగే ఇప్పటికే కేంద్రాలకు తరలించిన ధాన్యాన్ని సురక్షితంగా పరుచుకుని సంరక్షించుకోవాలని,ప్రతి రైతు సహకరించాలని కోరారు.తదుపరి ఆయన ఆలేరు పట్టణంలోని పోచమ్మవాడ,కుమ్మరి వాడ ప్రాంతాలను కూడా సందర్శించారు.గత వర్షాల్లో ఈ ప్రాంతాల్లో నీరు నిలిచిన నేపథ్యంలో,ఇలాంటి పరిస్థితులు మళ్లీ రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాస్,వార్డు అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఆంజనేయులు,ఎంపీడీవో సత్య ఆంజనేయ ప్రసాద్,మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్,గిర్దావర్ పూర్ణచందర్,మార్కెట్ సెక్రటరీ,ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకుడు స్వామి మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.ఆర్డీవో కృష్ణారెడ్డి అన్ని విభాగాల అధికారులు పూర్తి అప్రమత్తంగా ఉండి,రైతులకు అవసరమైన సహాయం అందించాలన్నారు.

# ముందస్తు తుఫాన్ వర్షాల నేపథ్యంలో జాగ్రత్తలు పాటించండి

**- ఆలేరు సీఐ యాలాద్రి సూచన**



ఆలేరు, అక్టోబర్ 29 (నిజం చెపుతాం)తుఫాన్ ప్రభావంతో జిల్లా వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆలేరు సీఐ యాలాద్రి సూచించారు.అత్యవసరమైతే తప్ప బయటికెళ్లరాదని,నీటి ప్రవాహాల దగ్గరగా, కాలువలు, కుంటల దాటే ప్రయత్నం చేయవద్దని ఆయన హెచ్చరించారు.విద్యుత్ తీగలు తెగి పడిన చోట్ల ఎట్టి పరిస్థితుల్లోనూ దగ్గరగా వెళ్లరాదని,చెట్లు కూలినపుడు లేదా గోడలు పడినపుడు వెంటనే పోలీసు లేదా అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇవ్వాలని సూచించారు.కొత్త దారులు ఎంచుకోవాలనుకుంటే ముందుగా ఆ మార్గం సురక్షితమా లేదా అనే విషయం తెలుసుకోవాలని,వర్షాల కారణంగా నీరు నిలిచిన ప్రదేశాల్లో వాహనాలు నడపకూడదని తెలిపారు.అత్యవసర పరిస్థితుల్లో వెంటనే 100 లేదా 112 నంబర్లకు కాల్ చేయాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.వర్షాల సమయంలో జాగ్రత్తలు పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని సీఐ యాలాద్రి చెప్పారు.

## 20 రోజుల్లో బట్టతలపై జుట్టు... శాస్త్రవేత్తల ప్రయోగం నిజమేనా?

పది రోజుల్లో బరువు తగ్గండి... నెల రోజుల్లో జుట్టు పెంచుకోండి... ఇలాంటి ఆకర్షణీయమైన ప్రకటనలు ఇంటర్నెట్‌లో రోజూ చూస్తూనే ఉంటాం. ఇప్పుడు ఈ జాబితాలోకి మరో సంచలన విషయం చేరింది. కేవలం 20 రోజుల్లో జుట్టును తిరిగి మొలిపించే ఒక ప్రత్యేక సీరమ్‌ను కనుగొన్నట్లు తైవాన్ శాస్త్రవేత్తలు ప్రకటించారు. ప్రఖ్యాత 'సెల్ మెటబాలిజం' జర్నల్‌లో ప్రచురితమైన ఈ పరిశోధన ఇప్పుడు పెద్ద చర్చకు దారితీసింది. అయితే, ఈ ప్రచారంలో నిజమెంత? నిపుణులు ఏమంటున్నారు? అనే విషయాలు తెలుసుకుందాం.

# మేడిపల్లి గ్రామ అభివృద్ధి కమిటీ ఎన్నిక

రామగుండం అక్టోబర్ 29,( నిజం న్యూస్) రామగుండం కార్పొరేషన్ పరిధిలోని,ఒకటవ డివిజన్ మేడిపల్లి గ్రామానికి చెందిన ప్రజలు మేడిపల్లి గ్రామ అభివృద్ధి కమిటీ ని ఏర్పాటు చేసుకున్నారు.అభివృద్ధి కమిటీ అధ్యక్షులుగా.. రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ అధ్యక్షులుగా మడిపెల్లి మల్లేష్,ప్రధాన కార్యదర్శిగా మద్ది రాజబాబు తో పాటు,26 మంది తో నూతన కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని,నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు మడిపెల్లి మల్లేష్ తెలిపారు. అనంతరం మల్లేష్ మాట్లాడుతూ... మంగళవారం రోజున నూతనంగా ఏర్పడిన కమిటీ సభ్యులందరికి నియామక పత్రం అందజేసి,అనంతరం కమిటీ సభ్యులతో ప్రతిజ్ఞ చెయ్యడం జరిగిందని మల్లేష్ తెలిపారుగత పాలకుల నిర్లక్ష్యంతో..100 సంవత్సరాల చరిత్ర కలిగిన మేడిపల్లి గ్రామాన్ని ఎవరు కూడా పట్టించుకోలేదని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ గెలిసిన సంవత్సర కాలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు.చేస్తున్న విషయం అందరికీ తెలిసిందే.మేడిపల్లి గ్రామంలో..మహిళా సోదరీమణులు ఆనందంగా బతుకమ్మ ఆడుకోవడం కోసం,గ్రామంలో ఐమాక్స్ లైట్లు ఏర్పాటు చేయడం జరిగిందని,సి సి రోడ్డు నూతన విద్యుత్ స్తంభాలు వీది లైట్లు ఏర్పాటు చేయడం జరిగిందని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆదేశాలతో సింగరేణి సిఎస్ఆర్ నుండి,26 లక్షల బడ్జెట్ తో కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేయడం జరిగిందని,కమ్యూనిటీ హాల్ పూర్తి బాధ్యత మేడిపల్లి గ్రామ అభివృద్ధి కమిటీ తీసుకుంటుందని,ఈ అభివృద్ధి కమిటీ యొక్క ముఖ్య ఉద్దేశం సింగరేణి సి ఎస్ ఆర్ నుండి,బయో టాయిలెట్స్ మరియు కమ్యూనిటీ హాలు ఏర్పాటు చేయడం జరిగిందని,వాటి మెంటైనెన్స్ అన్నీ కూడా నూతనంగా ఏర్పడిన అభివృద్ధి కమిటీ చూసుకుంటుందని, ఒకటోవ డివిజన్ లో ఉన్నటువంటి కుటుంబంలో ఏ శుభకార్యం జరిగిన,ఈ కమ్యూనిటీ హాల్ లో ఉ చితంగా వారి కార్యక్రమం జరుపుకునేలా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని మరియు ఇతర డివిజన్ ప్రజల కోసం కొంత రుసుము వసూలు చేసి, కమ్యూనిటీ హాల్ మెయింటెనెన్స్ కోసం ఉపయోగిస్తామని,ఈ కమిటీలో..ఎన్నుకోబడిన ప్రతి ఒక్కరు కూడా మేడిపల్లి గ్రామా అభివృద్ధికి సహకరించాలని, అధ్యక్షులు మడిపల్లి మల్లేష్ కోరారు.అధ్యక్షులు రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కి,మరియు నూతనంగా ఏర్పడిన మేడిపల్లి గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులందరికీ పేరుపేరునా..శుభాకాంక్షలు తెలియ జేస్తున్నానని, మడిపల్లి మల్లేష్ అన్నారు.ఈ కార్యక్రమంలో..డివిజన్ సోషల్ మీడియా ఇన్చార్జి గుర్రాల మల్లేష్ యాదవ్ తో పాటు,గ్రామస్తులు పాల్గొన్నారు.



# ఎన్‌టిపిసి లక్ష్మీపురం కమ్యూనిటీ హాల్ లో.. మెడికల్ క్యాంపు

రామగుండం అక్టోబర్ 29, (నిజం న్యూస్)29.10.2025 సి ఎస్ ఆర్, సి డి,ఎన్ టి పి సిఆధ్వర్యంలో..లక్ష్మీపురం కమ్యూనిటీ హాల్ యూపీఎస్ స్కూల్ ప్రాంతంలో..సిజినల్ వ్యాధులపై బిపి,షుగర్ వివిధ రకాల వ్యాధులపై మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగింది.వారికి అవసరమైన మందులు కూడా ఇవ్వడంతో పాటు,సంబంధించిన డాక్టర్ భాను ల్యాబ్ టెక్నీషియన్ మహమ్మద్ అన్వర్,వారి సిబ్బంది తో..వచ్చిన ప్రజలను పరీక్షించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య నాయకులు మాజీ కార్పొరేట్ కందుల సతీష్,జిల్లా అధికార ప్రతినిధి,లక్ష్మీపురం యాదవ సంఘం అధ్యక్షులు మెండ మహేందర్, సత్యనారాయణ,మెట్టు సుమన్,మరియు మహిళలు,వృద్ధులు పాల్గొన్నారు.ం



# గుండెపోటుతో ఉపాధ్యాయుడి మృతి

బయ్యారం:అక్టోబర్.29(నిజం చెపుతాం)మండలంలోనీ టిపిటిఎఫ్ ఉపాధ్యాయ సంఘానికి చెందిన ఉపాధ్యాయుడు గుండెపోటుతో మృతిచెందిన ఘటన బయ్యారం మండల కేంద్రంలో చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళితే ముస్తఫానగర్ నివాసి ఎస్కే.మౌలా (60) బయ్యారం ఎంపీపీస్ ఐజీ రోడ్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్నాడు.బుధవారం మధ్యాహ్నం 2:30 సమయంలో తన నివాసంలో విపరీతమైన గుండెనొప్పితో ఇబ్బంది పడుతూ కుప్పకూలిపోయారు.కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించెందుకు ప్రయత్నం చేస్తుండగా ఆయన మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.టిపిటిఎఫ్ ఉపాధ్యాయ సంఘ నాయకులు,పలువురు ఉపాధ్యాయులు మృతికి సంతాపం తెలిపారు.మృతుడికి భార్య బిస్మిల్లా,కూతురు ఆశ,కొడుకు అజిత్ ఉన్నారు.ఈ ఘటనతో ముస్తాఫనగర్ కాలనీలో విషాదచాయాలు అలుముకున్నాయి.



# తుఫాను బీభత్సానికి నష్టపోయిన పేదలను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలి

**- అఖిలభారత రైతు- కూలీ సంఘం" (- ఏ.ఐ.కె.ఎం.ఎస్)మహబూబాబాద్ జిల్లా కార్యవర్గం.**



మహబూబాబాద్, అక్టోబర్, 29, టౌన్ రిపోర్టర్( నిజాం న్యూస్ )"మొంథా" వినాశకర తుఫాను ప్రభావంతో నష్టపోయిన రైతాంగాన్ని, వ్యవసాయ కార్మికులను,పేదలను,ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలి సంఘం జిల్లా కార్యాలయంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బండపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్రం ఈ తుఫాను ప్రభావం వలన తీవ్ర గడ్డుపరిస్థితిని ఎదుర్కొంటున్నది రహదారులు ధ్వంసమైనవి. మళ్ళీ కొన్నిచోట్ల నీటివనరులు ధ్వంసమైనవి ఇంకా కొన్ని చోట్ల పేదల ఇండ్లు కూడా కూలిపోయినవి. పంటఉత్పత్తులు తడిసి ముద్దయినవి. కొన్నిచోట్ల మొలకలు కూడా వచ్చినవి. మిర్చిపైరునేలవాలికుళ్ళిపోతున్నది. కొన్నిచోట్ల పేదల ఇండ్లు కూలిపోయినవి. మరికొన్ని చోట్ల రైతాంగం యొక్క వ్యవసాయ ఉపకరణాలు,పశువులు,గొర్లు,మేకలుకొట్టుకుపోయినవి. వరి,పత్తి,మొక్కజొన్న తదితర నష్టపోయినరైతాంగాన్నియుద్ధ ప్రాతిపథికన నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలి. తడిసిన పంట ఉత్పత్తులను ఎలాంటి షరతు లేకుండా ప్రభుత్వం సత్వరమే కొనుగోలు చేయాలి. తడిసిన పంట ఉత్పత్తులను ప్రభుత్వ గిడ్డంగులు తదితర అనువైన స్థలాలలో ఆరబెట్టుకునేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి తక్షణమే రైతాంగాని కిటర్పో పట్టాసీట్లను ఉచితంగా సరఫరా చేయాలి అని వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు అలాగే రెవెన్యూ, పోలీస్, విద్యుత్ శాఖల వారు సమన్వయంతో పనిచేసి రైతాంగాన్ని పేదలనుఆదుకోవాల్సిందిగా సంఘం కోరుతుంద న్నారు.

# ఎటువంటి తేమ పరీక్ష లేకుండా పూర్తిస్థాయిలో రైతుల వద్ద నుండి పత్తి కొనుగోలు చేయాలి

**- జిల్లా అడిషనల్ కలెక్టర్ కి వినతి పత్రం అందజేసిన బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు ఆవిడపు ప్రణయ్**



ఆసిఫాబాద్ అక్టోబర్ 29, (నిజం చెపుతాం)ఎటువంటి తేమ పరీక్ష లేకుండా పూర్తిస్థాయిలో రైతుల వద్ద నుండి పత్తి కొనుగోలు చేయాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ కి బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు ఆవిడపు ప్రణయ్ వినతి పత్రం అందజేశారులి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన జిల్లాలో వ్యవసాయం చేసే రైతులందరూ ఎక్కువ శాతం పత్తి పంట నే పండిస్తారు ఎండనకా వాననక వ్యవసాయం చేసే రైతులకు ఈసారి వాతావరణ దుష్ప్రభావం దండిగానే పడిందన్నారులి ఈ ఏడాది అధిక వర్షాలతో పత్తి చెట్లకు ఖాతా,పూత విపరీతంగా రాలిపోయి పంట కేవలం 20%నుండి 30 % మాత్రమే దిగుబడి వచ్చేలా ఉంది దీంతో రైతులకు కనీస పెట్టుబడి డబ్బులు కూడా వచ్చేలా లేవు కౌలు రైతుల పరిస్థితి అయితే మరింత దారుణంగా ఉందని ఇప్పుడు కురుస్తున్న వర్షాలు రైతులని కోలుకోలేకుండా చేస్తున్నాయని కావున మీరు చొరవ తుసుకొని ప్రభుత్వం దృష్టికి రైతుల సమస్యలను తీసుకెళ్లి తేమ పరీక్ష లేకుండ పూర్తి స్థాయిలో పత్తి కొనుగోలు చేసే విధంగా ధోహధపడాలని కోరారు వినతి పత్రం ఇచ్చిన వారిలో బీసీ యువజన సంఘం ఆసిఫాబాద్ డివిజన్ అధ్యక్షులు బొట్టుపల్లి ప్రశాంత్, బీసీ యువజన సంఘం జిల్లా నాయకులు బొట్టుపల్లి సాయి కృష్ణ, పిప్పిరి సమ్మన్న,గుడికందుల రాము తదితరులు ఉన్నారులి

# మానవత్వానికి నిలువెత్తు నిదర్శనం సి. ఐ. రవి కుమార్.





**- గ్రామస్తులతో కలసి,రైలు ప్రయాణికులకు ఆపన్న హస్తం అందించిన సీఐ రవికుమార్.**

బయ్యారం:అక్టోబర్.29.(నిజం చెపుతాం)మొంథా తుఫాన్ కారణంగా జిల్లాలో బుధవారం ఉదయం నుండి ఎడతెరిపి లేని వర్షం కురుస్తున్న కారణంగా రైల్వే ట్రాక్ పై నీరు నిలిచిపోవడంతో ఎక్కడి ట్రైన్స్ అక్కడే ఆగిపోవడంతో కోణార్క్ ఎక్స్ ప్రెస్ ప్రయాణిస్తున్న ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.విషయం తెలుసుకున్న బయ్యారం సీఐ రవి కుమార్ జిల్లా ఎస్పీ సుదీర్ రామ్నాథ్ కేకన్ ఆదేశాల మేరకు ప్రయాణికులకు సహాయం అందిచ్చేందుకు మేమున్నామంటూ గుండ్రాతిమడుగు రైల్వే స్టేషన్ లో ఆగి ఉన్న రైలులో ప్రయాణికులకు తినడానికి ఏమి దొరకకపోవడంతో గంటల తరబడి వేచి చూస్తున్న చిన్న పిల్లలు,వృద్ధులు,ప్రయాణికుల ఇబ్బందులను గమనించిన మండల పోలీస్ యంత్రాంగం బయ్యారం సీఐ రవికుమార్ ఆధ్వర్యంలో స్థానికులు, తమ సిబ్బందితో కలిసి గుండ్రాతిమడుగు రైల్వే స్టేషన్లో కోణార్క్ ఎక్స్ ప్రెస్ రైలు ప్రయాణికులకు బ్రెడ్, అరటి పండ్లు, మంచినీరు,బిస్కెట్ ప్యాకిట్స్, వారికి తినడానికి ఆహార పదార్థాలను అందించి పోలీసు తరపున ఆపన్న హస్తం అందించి రైలు ప్రయాణికులను ఆదుకున్నారు.వీరి సేవలకు రైలు ప్రయాణికులు, కృతజ్ఞతలు, అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్సై మైహబూబి, ఇతర పోలీస్ సిబ్బంది,బయ్యారం గ్రామస్తులు,నాయకులు, వైస్ రెడ్డి, ఎల్లావుల మల్లయ్య,కృష్ణ, కోటి,ఆశ,కొల్లా వెంకటేశ్వరరావు,నరేందర్, సుమన్,మాధవరావు,సాయి,సైదులు, నాగేందర్, క్రాంతి, వెంకటకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

**- కమిషనర్ లక్ష్మారెడ్డి**



జడ్చర్ల అక్టోబర్ 29. (నిజం చెపుతాం) భారీ వర్షాలు ఉన్నాయి కావున ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి మరియు ప్రజలు అత్యఅవసరం ఉన్నచో బయటకి రాగలరు అని కమిషనర్ జి లక్ష్మారెడ్డి బుధవారం వివిధ వార్డులలో 20 వార్డ్ డ్రైనేజీ మరియు రోడ్ల ను పరిశీలించడం జరిగినది మరియు మున్సిపల్ సిబ్బందికి తగిన సలహాలు సూచనలు తెలియజేయడం జరిగింది. ఏడో వార్డులో గల ఊర చెరువు ను పరిశీలించడం జరిగినదిమరియు 23వ వార్డు పరిశీలించడం జరిగినది ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ ఉమా శంకర్ గౌడ్, నాయకులు మాజీ సర్పంచ్ గుండు వెంకటేష్, సత్యం, తాజుద్దీన్, మరియు వార్డ్ అధికారులు శ్రావణ్ ,మణిదీప్ తదితరులు పాల్గొన్నారు

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- సిఐ వేణుగోపాల్ రావు...**

మాద్గుల అక్టోబర్ 29( నిజం చెపు తాం): గత మూడు రోజులుగా నిరంతరంగా కురుస్తున్న వర్షాలకు మండల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని సీఐ వేణుగోపాలరావు సూచించారు.అందులో భాగంగా మండల పరిధిలోని సుద్దపల్లి వాగు రహదారిపైకి పొంగి ప్రవహిస్తోంది.ఈ విషయం తెలిసిన వెంటనే మద్గుల సీఐ టి. వేణుగోపాల్ రావు, ఎస్సై రాఘవేందర్ సంఘటనా స్థలాన్ని సందర్శించి పరిస్థితిని పరిశీలించారు.అనంతరం ప్రజల భద్రత కోసం పోలీసులు సుద్దపల్లి గ్రామ చివరలో బ్యారికేడ్లు,అలాగే ఇతర చివర ట్రాఫిక్ కోన్లు ఏర్పాటు చేసి, ప్రమాదాలను నివారించే చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు సమీప గ్రామాల ప్రజలకు ఈ మార్గం ద్వారా ప్రయాణం చేయవద్దని, ప్రత్యామ్నాయ మార్గాలను ఉపయోగించుకోవాలని సూచించారు.వర్షాకాలంలో వాగులు,చెరువులు పొంగిపొర్లే ప్రాంతాల వద్ద జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# మొంథా తుఫాన్ తీవ్రత దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- కమిషనర్ లక్ష్మారెడ్డి**



జడ్చర్ల అక్టోబర్ 29. (నిజం చెపుతాం) భారీ వర్షాలు ఉన్నాయి కావున ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి మరియు ప్రజలు అత్యఅవసరం ఉన్నచో బయటకి రాగలరు అని కమిషనర్ జి లక్ష్మారెడ్డి బుధవారం వివిధ వార్డులలో 20 వార్డ్ డ్రైనేజీ మరియు రోడ్ల ను పరిశీలించడం జరిగినది మరియు మున్సిపల్ సిబ్బందికి తగిన సలహాలు సూచనలు తెలియజేయడం జరిగింది. ఏడో వార్డులో గల ఊర చెరువు ను పరిశీలించడం జరిగినదిమరియు 23వ వార్డు పరిశీలించడం జరిగినది ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ ఉమా శంకర్ గౌడ్, నాయకులు మాజీ సర్పంచ్ గుండు వెంకటేష్, సత్యం, తాజుద్దీన్, మరియు వార్డ్ అధికారులు శ్రావణ్ ,మణిదీప్ తదితరులు పాల్గొన్నారు

# మొంథా తుఫాన్ తీవ్రత దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- ఎమ్మార్వో ఎంపీడీవో శ్రీనివాస్, గిరిధర్**




తొర్రూర్ అక్టోబర్ 29(నిజం చెప్పుతాం)రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న మొంథా తుఫాన్ తీవ్రత దృష్ట్యా మండల ప్రజలు ఎవరు బయటికి రావద్దని అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ శ్రీనివాస్,ఎంపీడీవో గిరిధర్ కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తొర్రూరు మండలంలోని వివిధ గ్రామాలలో ఉన్నటువంటి చెరువులను జిపిఓలు,పోలీస్ వారితో కలిసి పరిశీలించామని క%శీ%టాయపాలెం, గుర్తూరు పోయే రోడ్డు వద్ద భారీ కేడులు ఏర్పాటు చేశామని అన్నారు. గుర్తూరు నుండి సోమరం వెళ్లే ఈదుల వాగును పరిశీలించడం జరిగిందని, ప్రస్తుతానికైతే ఇప్పుడు కురిసే వర్షానికి కొద్దిగా నీరు ప్రవహిస్తుందని, ప్రతి గ్రామంలో కూడా జిపిఓ లు అందుబాటులో ఉన్నారని తెలిపారు.ఎటువంటి ఆస్తి నష్టం కాని, వివిధ కారణాల సమస్యలు ఏమైనా అత్యవసరంగా ఉంటే ఇట్టి సమాచారం తాసిల్దార్,గిరిదావర్ లకు తెలియ పరచాలని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉండేందుకు అన్ని గ్రామాల జిపిఓ లకి ఆదేశాలు జారి చేసామని తహసిల్దార్ తెలిపారు.

# భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో తొర్రూరు మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..

**- తొర్రూరు ఎస్సై జి.ఉపేందర్**



తొర్రూరు అక్టోబర్ 29(నిజం చెప్పుతాం)మొంథ తుఫాన్ తీవ్రత దృష్ట్యా రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో భాగంగా తొర్రూరు పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై జి.ఉపేందర్ తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అవసరమైతే తప్ప ప్రజలెవరు కూడా బయటికి రావద్దని,పొంగి పొర్లుతూ ప్రవహించే జలపాతాలు చెరువులు, కుంటలు కెనాల్ కాలువల వద్దకు వెళ్ళవద్దని,మత్తడి వాగులు దాటే ప్రయత్నం చేయవద్దని,రోడ్డుపై వెళ్లేటప్పుడు గుంతలను గమనించి క్షేమంగా వెళ్లాలని మీ రక్షణే మా బాధ్యత అని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

# జిల్లా వైద్యాధికారి ఆకస్మిక తనిఖీ

**- వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచనలు**



నర్సంపేట, అక్టోబర్ 29 (నిజం న్యూస్):జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సాంబశివరావు గారు ఈరోజు స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇటీవల తుఫాన్ ప్రభావంతో జిల్లాలో వర్షాలు అధికంగా కురుస్తుండటంతో, వైద్య సిబ్బంది పూర్తి స్థాయిలో అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు.హై రిస్కు ప్రాంతాలలో డెలివరీకి సిద్ధంగా ఉన్న గర్భిణీ స్త్రీలను సురక్షిత ప్రాంతాల్లోని ఆసుపత్రులకు 108 వెహికల్ ద్వారా తరలించాలని, ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.తనిఖీ సందర్భంగా ఆయన పీహెచ్సీ రికార్డులను పరిశీలించి, జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు సక్రమంగా అమలవుతున్నాయా లేదా అన్నది సమీక్షించారు. పీహెచ్సీ భవనాన్ని కూడా పరిశీలించి అవసరమైన సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జ్యోతి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రాజయ్య, స్టాఫ్ నర్స్ చిన్ని, ఫార్మసీ ఆఫీసర్ శ్రీనివాస చారి, మోక్ష మేరీ తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# విరిగిపడ్డ చెట్లను తొలగించి ప్రాణాలు కాపాడిన అంబులెన్స్ సిబ్బంది

**- రెండు ప్రాణాలు కాపాడడం కోసం తుఫాన్ కారణంగా విరిగిన చెట్లను తొలగించినఅంబులెన్స్ సిబ్బంది......**



మహబూబాబాద్, అక్టోబర్, 29, జిల్లా ప్రతినిధి (నిజం న్యూస్)మెంథాతుఫాన్ కారణం గా భారీ వర్షాల కురుస్తున్న నేపథ్యంలో నెల్లికుదురు– మహబూబాబాద్ ప్రధాన రహదారిపై చెట్టు విరిగి రహదారి కి అడ్డంగా పడింది. ఇదే క్రమంలో నెల్లికుదురు మండలంలోని వావిలాల గ్రామంలో ఒక వ్యక్తి కి శ్వాసలో ఇబ్బంది ఉన్నదని 108 కు ఫోన్ చేయడం జరిగింది.అలాగే రావిరాల గ్రామంలో పురిటి నొప్పులు వస్తున్నాయని అంబులెన్స్ కి ఫోన్ చేయడం జరిగింది. నెల్లికుదురు ఏఇనుగుర్తి రెండు అంబులెన్సులు వచ్చి అక్కడ ఉన్న పరిస్థితి గమనించి రోడ్డుపై కదిలే పరిస్థితి లేదు.అని 108 సిబ్బంది మల్లేష్ యాదవ్ వీరన్న. రాజు. భారీ వర్షాన్ని సైతం చేయకుండా పేషెంట్ ప్రాణాలే పరమావధిగా భావించి అంబులెన్స్ దిగి వారే స్వయంగా భారీ చెట్టును గొడ్డలితో నరికి రోడ్డును చేయడం జరిగింది వెంటనే వెళ్లి ప్రాణాలను సైతం రక్షించడం జరిగింది.ఇ సంఘటన చుసిన ప్రజలు 108 సిబ్బంది ని అభినదిచారు.

# నవంబర్ 1న ఇందిరాపార్కు వద్ద ధర్నా

**- పోస్టర్ ఆవిష్కరణ**



రామగుండం అక్టోబర్ 29,( నిజం న్యూస్)బహుజన్ సమాజ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో..నవంబర్తేదీ:1.11.2025 రోజున హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు అమలుచేయాలని, డిమాండ్ చేస్తూ..విశాల మహాధర్నా కార్యక్రమం నిర్వహిచడం జరుగుతుంది.ధర్నా సంబందించిన పోస్టర్స్ ను సుల్తానాబాద్ డా,బిఆర్ అంబేద్కర్ విగ్రహంవద్ద బీఎస్పీ పెద్దపల్లి నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో..బీ ఎస్ పి జిల్లా ఉపాధ్యక్షుడు నర్ల గోపాల్ యాదవ్,జిల్లా ప్రధాన కార్యదర్శి కాంపెల్లి బాబు ఆవిష్కరించారు.అనంతరం వారు మాట్లాడుతూ..బిసిల జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు అమలుచేయడంలో.. కాంగ్రెస్,బీజేపీ,పార్టీలు అన్యాయం చేస్తున్నయని అన్నారు. అగ్రకుల నాయకత్వం అధికారంలో ఉన్న, ప్రభుత్వాలు బిసిలపై కపటప్రేమ చూపుతూ.. మోసపూరిత జీవోలను తెస్తూ.. మభ్యపెడుతున్నాయని అన్నారు.ఈకార్యక్రమంలో..జిల్లా మాజీ అధ్యక్షుడు గొట్టే రాజు,పెద్దపల్లి నియోజకవర్గ అధ్యక్షుడు బొంకురి దుర్గయ్య,ప్రధాన కార్యదర్శి సాతురి అనిల్,సీనియర్ నాయకుడు పొగుల ఆనంద్,అసెంబ్లీ మహిళా కన్వీనర్ కల్వలశోభ,సుల్తానాబాద్ మండల అధ్యక్షుడు బోయిని రంజిత్,పట్టణ అధ్యక్షుడు మాతంగి శంకర్,పెద్దపల్లి పట్టణ అధ్యక్షురాలు రామిల్ల శారద,బొంకురి రమేష్ పాల్గొన్నారు.

# గ్రామాలను పరిశుభ్రంగా తయారు చేయాలి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
**- అనుమతి లేకుండా ఇంటి నిర్మాణాలు చేపట్టిన వారి పై కఠిన చర్యలు**
**- నవంబర్ 3 నుంచి, నవంబర్ 11 వరకు ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్**



రామగుండం అక్టోబర్ 29, (నిజం న్యూస్) గ్రామాలను పరిశుభ్రంగా తయారు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పంచాయతీ శాఖ పని తీరు పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,గ్రామాల్లో అనుమతి లేకుండా ఎలాంటి నిర్మాణాలు చేయరాదని.అక్రమ నిర్మాణాల చేసిన వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని,నవంబర్ 3 నుంచి నవంబర్ 11 వరకు,పెద్దపల్లి జిల్లాలోని ప్రతి గ్రామంలో ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ చేపట్టాలని,గ్రామాలలో.. ప్లాస్టిక్ ఎక్కడ ఉండడానికి వీలు లేదని,చిన్న కవర్ కూడా ఉండవద్దని,ఆ రీతీలో పారిశుధ్య పనులు చేయాలని కలెక్టర్ సూచించారు. గ్రామీణ ప్రాంతాలలో ఖాళీ స్థలాలు ఎక్కడ చెత్త ఉండకుండా చూసుకోవాలని,ప్రతి ఇంటి నుంచి చెత్త సేకరణకు నిర్దిష్ట షెడ్యూలు ఫాలో కావాలని,ప్రజలు ఎవరు బయట చెత్త వేయడానికి వీలు లేదని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామాలలో ఉన్న పిచ్చి మొక్కలను,పోదలను పూర్తి స్థాయిలో తొలగించాలని,కాల్వల పక్కన ఉన్న చెత్త శుభ్రం చేయాలని,ప్రభుత్వ పాఠశాలలు,ఆసుపత్రులు, పంచాయతీ భవనం, ప్రభుత్వ కార్యాలయాల పరిధిలో పారిశుధ్య నిర్వహణకు అధిక ప్రాధాన్యత కల్పించాలని, గ్రామాలలో అందుబాటులో ఉన్న ట్రాక్టర్లను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. గ్రామాలలో స్పష్టమైన మార్పు కనిపించేలాగా పారిశుధ్య నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాలలో పన్ను వసూలు చాలా తక్కువగా ఉందని , నవంబర్ 7 నాటికి కనీసం నిర్దేశించుకున్న లక్ష్యంలో 60% పన్ను వసూలు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా సేకరించడం పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. గ్రామాలలో త్రాగునీటి సరఫరా వ్యవస్థను చెక్ చేసుకోవాలని ఎక్కడైనా చిన్న చిన్న ఇబ్బందులు ఏర్పడితే వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, ప్రతి ఇంటికి శుద్ధమైన త్రాగునీరు సరఫరా చేయాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య ,ఎంపిఓ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆగిన రైళ్లు ఆదుకున్న అధికారులు





**- భారీ వర్షాల కారణంగా డోర్నకల్ లో గోల్కొండ ఎక్స్ ప్రెస్, మహబూబాబాద్ రైల్వే స్టేషన్ లో కృష్ణ ఎక్స్‌ప్రెస్,నిలిపివేత.**
**- ప్రయాణికులకు పోలీసు సిబ్బంది మానవతా సహాయం**
**- అభినందించిన రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ శ్రీ బి. శివధర్ రెడ్డి**



మహబూబాబాద్, అక్టోబర్, 29, టౌన్ రిపోర్టర్ (నిజం న్యూస్) జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా డోర్నకల్ లో గోల్కొండ ఎక్స్ ప్రెస్, మహబూబాబాద్ రైల్వే స్టేషన్ లో కృష్ణ ఎక్స్‌ప్రెస్ రైళ్లు నిలిచిపోయాయి. ఈ సందర్భంగా రైళ్లలో ఉన్న ప్రయాణికులు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఎస్పీ సుధీర్ రంగనాథ్ కేకన్ స్పందించి సంబంధిత పోలీసు అధికారులను సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశించారు మహబూబాబాద్ టౌన్ సీఐ మహేందర్ రెడ్డి , రూరల్ సీఐ సరవయ్య , డోర్నకల్ సీఐ చంద్రమౌళి మరియు సిబ్బంది, ఎస్ఐలు మరియు కానిస్టేబుళ్లు రైల్వే స్టేషన్‌కు చేరుకొని రైలులోని ప్రయాణికులకు వాటర్ బాటిల్స్, బిస్కెట్ ప్యాకెట్లు, పులిహోర పొట్లాలు అందజేశారు రైలు ఆలస్యం అయినప్పటికీ, ప్రయాణికులు ఇబ్బందులు పడకుండా పోలీసు సిబ్బంది సకాలంలో సహాయం అందించి మానవతా దృక్పథంతో సాయం చేశారు ఈ సందర్భంగా మహబూబాబాద్ జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.... మహబూబాబాద్ పోలీస్ ఎప్పుడూ ప్రజలతో ఉంటారని, అత్యవసర పరిస్థితుల్లో ఎక్కడైనా సహాయం అవసరమైతే ప్రజలు నిర్భయంగా పోలీసులను సంప్రదించవచ్చని తెలిపారు ప్రజలకు సేవ చేయడం పోలీసుల ప్రధాన ధ్యేయమని, వర్షం వంటి విపత్తు సమయంలో ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తామని ఎస్పీ పేర్కొన్నారుమానవతా దృక్పథంతో స్పందించి భారీ వర్షాల్లో ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులకు సహాయం చేస్తున్న మహబూబాద్ జిల్లా పోలీసులను డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ అభినందించారు. ఆపదలో ఆదుకున్న పోలీస్ సిబ్బంది కృషిని ప్రశంసించారు.

# ఎఫ్.ఏ.క్యూ నిబంధనలకు అనుగుణంగా ధాన్యం కొనుగోలు చేయాలి

**-జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



జయశంకర్ భూపాలపల్లి(నిజం చెపుతాం)అక్టోబర్ 29: భూపాలపల్లి ఐడీఓసీ కార్యాలయ సమావేశ మందిరంలో బుధవారం ఖరీఫ్ ధాన్యం కొనుగోలుపై రెవెన్యూ, పౌర సరఫరాలు, పౌర సరఫరాల సంస్థ, వ్యవసాయ, సహకార, రవాణా, గ్రామీణాభివృద్ధి శాఖాధికారులు, రైస్ మిల్లర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, ప్రభుత్వ మార్గదర్శకాలు మరియు ఎఫ్.ఏ.క్యూ నిబంధనలకు అనుసరించి ధాన్యం కొనుగోలు నిర్వహించాలని సూచించారు. ఈ సీజన్‌లో మొత్తం 44,396 హెక్టార్లలో వరి పంట సాగు జరిగిందని, దాదాపు 1.52 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు చేరే అవకాశం ఉన్నందున, గత సంవత్సరం అనుభవాలను దృష్టిలో ఉంచుకుని పకడ్బందీగా కొనుగోలు ప్రక్రియ నిర్వహించాలని అధికారులకు, మిల్లర్లకు సూచించారు. జిల్లాలో సహకార సంఘాలు, డిఆర్డీఏ ద్వారా 204 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. నవంబర్ మొదటి వారం నుండి కోతలు ప్రారంభం అవుతున్నందున నిర్దేశించిన ప్రాంతాల్లో కొనుగోలు కేంద్రాలు ఎత్తైన ప్రదేశంలో ఏర్పాటు చేసి కొనుగోలు చేసేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు. ప్రతి కేంద్రాన్ని పరిశీలించి ఏర్పాట్లుపై ధ్రువీకరణ నివేదికలు ఇవ్వాలని పేర్కొన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వేగంగా మిల్లులకు తరలించేలా తగిన సంఖ్యలో లారీలు అందుబాటులో ఉంచాలని సూచించారు. కొనుగోలు తదుపరి తక్షణమే ఆన్లైన్ ప్రక్రియ పూర్తి చేయాలని స్పష్టం చేశారు. కొనుగోలు కేంద్రాల్లో సరిపడ గన్నిసంచులు, టర్పాలిన్‌లు, ఎలక్ట్రానిక్ కాంటాలు, ఎఫ్.ఏ.క్యూ నిబంధనలు, కనీస మద్దతు ధర వివరాలతో రెండు ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ధాన్యంలో రాళ్లు, మట్టి గుల్లలు లేకుండా ప్యాడి క్లీనింగ్ మిషన్లతో శుభ్రపరిచే చర్యలు తీసుకోవాలన్నారు.అనంతరం ధాన్యం కొనుగోలు ప్రక్రియపై పవర్ పాయింట్ ద్వారా అవగహన కల్పించారు. ఈ సమావేశంలో రెవెన్యూ ఆదనపు కలెక్టర్ అశోక్ కుమార్, పౌరసరఫరాల అధికారి కిరణ్ కుమార్, డిఎం రాములు, సహకార అధికారి వాలియానాయక్, వ్యవసాయ అధికారి బాబురావు, డి ఆర్ డి ఓ బాలకృష్ణ, మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యాన వన పంటలపై అవగాహనకు ఉద్యాన దర్శిని పుస్తకాలు ఎంతగానో ఉపయోగం

**-జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం)అక్టోబర్ 29: భూపాలపల్లి జిల్లా ఐడిఓసి కార్యాలయంలో బుధవారం ఉద్యాన వన శాఖ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారులు మరియు మండల వ్యవసాయ అధికారులకు ఉద్యాన దర్శిని పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయంలో రైతులకు ఆధునిక పద్ధతులు, పంట సంరక్షణ, మార్కెట్ సదుపాయాలు, రాయితీల వివరాలు క్షేత్ర స్థాయిలో విస్తరణాధికారులు రైతులకు తెలియచేయాలని తెలిపారు. ఉద్యాన దర్శిని పుస్తకంలోని సమాచారాన్ని గ్రామస్థాయికి చేర్చి ప్రతి రైతును ప్రయోజనవంతులను చేయాలని సూచించారు. జిల్లాలో ఉద్యాన పంటల విస్తరణకు ప్రభుత్వం తీసుకొస్తున్న పథకాల వివరాలు రైతులకు అర్థమయ్యేలా, అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, జిల్లా ఉద్యాన శాఖాధికారి సునీల్ కుమార్, జిల్లా వ్యవసాయాధికారి జాడి బాపురావు, సహకార అధికారి వాలియా నాయక్, డిఆర్డీఓ బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# వర్షాన్ని సైతం లెక్కచేయ్యకుండా నిరసన దీక్ష చేస్తున్న శ్రీనివాస్ రెడ్డి


**-సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసి పార్టీ నాయకులు సంఘీభావం.**
**-దాడి చేసిన వారిని తక్షణమే అరెస్ట్ చేయాలి.**



బయ్యారం:అక్టోబర్.29.(నిజం చెపుతాం)బయ్యారం మండలంలో కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు నాయిని శ్రీనివాస్ రెడ్డి, చల్లా గోవర్ధన్ యాదవ్ గత రెండు రోజులుగా తనపై హత్యాయత్నం చేసిన సొంత పార్టీ నాయకులను అరెస్టు చేయాలంటూ పోలీసుల వైఖరిని నిరసిస్తూ మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన దీక్ష చేపట్టారు.మొంథో తుఫాన్ వర్షం సైతం కూడా లెక్కచేయకుండా నిరసన దీక్షను బుధవారం కొనసాగించారు. దీక్షకు మండలంలోని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య,కాంగ్రెస్ పార్టీ శ్రేణులు గ్రామ శాఖ నాయకులు సంఘీభావాన్ని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సొంత పార్టీలోని నాయకులకు రక్షణ కరువైందని,మండల ప్రజలకు, స్థానికులకు ఏమి రక్షణ కల్పిస్తారని ఎద్దేవా చేశారు.మండలంలో భౌతిక దాడులు చేస్తూ భయభ్రాంతులకు గురిచేయాలని చూడటం చట్టాన్ని వారి చేతిలోకి తీసుకోవడమేంటని,చట్టాన్ని పరిరక్షించాల్సిన అధికారులు మౌనంగా ఉండడం దేనికి సంకేతం అని వారు ప్రశ్నించారు.ఇప్పటికైనా హత్యాయత్నం,భౌతిక దాడులు చేసిన వారిపై చట్టపరంగా పోలీస్ అధికారులు శిక్షించి అరెస్టు చేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఏపూరి వీరభద్రం,కమిటీ సభ్యులు తుడుం వీరభద్రం,కొదుమూరి నాగేశ్వరరావు,నేతగాని రాకేష్ రామచంద్రపురం కాంగ్రెస్ నాయకులు పోలిపోయిన వెంకటేశ్వర్లు వీరభద్రం బండి యాదగిరి నాయక్ , బీసీ నేత వినయ్ కుమార్ గౌడ్ ఇరుస్లాపురం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కేస నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాలు,వరదల నేపథ్యంలో జిల్లా యంత్రాంగం, ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**-జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం)అక్టోబర్ 29: బుధవారం టెలి కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన సమీక్షలో రెవెన్యూ, పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి, భూపాలపల్లి మరియు మహదేవ్‌పూర్%-%1, 2 డివిజన్ల ఇరిగేషన్ అధికారులు, వ్యవసాయ శాఖ, జిల్లా వైద్యాధికారి, ఆసుపత్రుల సమన్వయ అధికారి, విద్యుత్, విద్యా, ప్రణాళిక, సంక్షేమ శాఖ అధికారులు పాల్గొన్నారు. జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాలు, నదులు%-%వాగుల్లో పెరుగుతున్న ప్రవాహాల దృష్ట్యా అత్యవసర చర్యలు, సహాయక చర్యలు, ప్రమాద నివారణ చర్యలపై సూచనలు జారీ చేశారు. జిల్లాలోని వాగులు, వంతెనలు, లోతట్టు ప్రాంతాలు, ప్రమాద సూచన కేంద్రాలపై నిరంతర నిఘా పెట్టాలని ఆదేశించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు, పునరావాస ఏర్పాట్లు చేయాలని సూచించారు. వాతావరణ శాఖ హెచ్చరికలను వెంటనే రైతులకు, ప్రజలకు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అత్యవసర సేవల సిబ్బంది 24ఐ7 అప్రమత్తంగా ఉండాలని, విద్యుత్, రోడ్లు, త్రాగునీరు, వైద్య సేవలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. రానున్న రెండు రోజులు మొంథా తుఫాను ప్రభావంతో భారీవర్షాలు కురిసే అవకాశముండడంతో ప్రజలు అత్యంత జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఇంటి నుండి చాలా అవసరమైతే తప్ప బయటకు వెళ్లకూడదు. పొంగుతున్న వాగులు, నదులు, చెరువులను దర్శించడానికి వెళ్లొద్దు. చెరువుల బండల పరిరక్షణకు స్థానిక శాఖలు చర్యలు తీసుకోవాలి. రహదారులపై నీరు ప్రవహించే ప్రాంతాల్లో బారికేడింగ్ ఏర్పాటు చేసి రాకపోకలు నియంత్రించాలి. శిథిలావస్థలో ఉన్న పాఠశాలలు, భవనాలలోని ప్రజలు, విద్యార్థులను సురక్షిత ప్రాంతాలకు తరలించాలి. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, విద్య, వైద్య, ప్రణాళిక, వ్యవసాయ, సంక్షేమ శాఖల అధికారులు, ఇరిగేషన్, పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి శాఖ ఇంజినీర్లు తదితరులు పాల్గొన్నారు.

# పుట్టినరోజు వేడుకలకు దూరంగా మాజీ ఎమ్మెల్యేడాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి

**- తుఫానుతో ప్రజల ఇబ్బందులు పడుతున్నసమయంలో వేడుకలుసరికాదని దూరంగా ఉండాలని నిర్ణయం**



నిజం చెపుతాం న్యూస్ అనపర్తి, అక్టోబర్ 29:మొంథా తుఫాను ప్రభావంతో అనపర్తి నియోజకవర్గంలోని రైతులు,ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఇలాంటి సమయంలో ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామ్యం కావడం ప్రతి నాయకుడి కర్తవ్యం అని భావిస్తూ, మాజీ ఎమ్మెల్యే, అనపర్తి వైయస్ఆర్‌సీపీ సమన్వయకర్త డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి అక్టోబర్ 31న జరగాల్సిన తన జన్మదిన వేడుకలను రద్దు చేసినట్లు ప్రకటించారు ప్రజలు ఇబ్బందుల్లో ఉన్నప్పుడు వేడుకలు జరుపుకోవడం సరికాదని,తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో పార్టీ శ్రేణులు,అభిమానులు ప్రజలకు అండగా నిలవాలని ఆయన తెలిపారు.అలాగే తన జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడానికి ఎవరూ అనపర్తికి రావద్దని,ప్రజల పట్ల సహాయం చేయడం తనకు నిజమైన బహుమతిగా భావిస్తున్నానని ఆయన స్పష్టం చేశారు.

# ప్రాణనష్టాన్ని తగ్గించాం.. ప్రజలకు భరోసా కల్పించాం

**-మంత్రి సుభాష్**



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం) చల్లా శ్రీనివాస్.. జిల్లా బ్యూరో.. అక్టోబర్ 29.. నిజం చెపుతాం న్యూస్...రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముందుచూపు, వాతావరణ శాఖ హెచ్చరిక లు, అధికార యంత్రాంగం సమన్వయంతో మో%శీ%తా తుఫాన్ ను సమర్థవంతంగా ఎదుర్కొన్నామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. బుధవారం ఆయన ఓదూరు గ్రామంలో తుఫానుకు నేలవారిన పంట పొలాలను పరిశీలించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. తుఫాను పట్ల వాతావరణ శాఖ ముందే హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో కూటమి ప్రభుత్వం అధికార యంత్రాంగాన్ని, ప్రజలను అప్రమత్తం చేయడం ద్వారా ప్రాణా నష్టం జరగకుండా కాపాడుకున్నాం అన్నారు. తుఫాను ముందస్తు చర్యలతో పాటు, 8 నెలలు దాటిన గర్భిణీ స్త్రీలను హాస్పిటల్స్ లో చేర్చడం, వృద్ధులు పిల్లలు పట్ల ప్రత్యేక శ్రద్ధ, లక్షల మందిని తుఫాను సహాయక శిబిరాల్లో చేర్చి వారికి అన్ని సదుపాయాలు కల్పించడం, 24/7 నిరంతరం సీఎం చంద్రబాబు, మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికార యంత్రాంగం అందరూ పరిస్థితులు సమీక్షిస్తూ జాగ్రత్తలు తీసుకోవడం వల్ల నష్టాన్ని తగ్గించ గలిగామన్నారు.ఇది ఖచ్చితంగా సీఎం చంద్రబాబు నాయుడు లాంటి అత్యంత సమర్థ నాయకుడు మైక్రో లెవెల్ మేనేజ్మెంట్ చేయగలగడం వల్లనే సాధ్యమైంది అన్నారు. అలాగే పునరావాస కేంద్రాల్లో తలదాచుకున్న వారికీ కూటమి ప్రభుత్వం ఒక్కొక్కరికి మూడు వేలు ఆర్థిక సహాయం, 25 కేజీల బియ్యం, కేజీ కందిపప్పు, కేజీ ఆయిల్, కేజీ పంచదార, కేజీ బంగాళదుంపలు, కేజీ ఉల్లిపాయలు వంటి నిత్యవసరాలు ఇచ్చేందుకు నిర్ణయించిందన్నారు.తుఫాను కారణంగా పనులు లేని కుటుంబాలకు ఆర్థిక సహాయం ఉపాయోగ కరంగా ఉంటుందన్నారు. అలాగే మత్స్యకారులకు, చేనేత కార్మికులకు 50 కేజీల బియ్యం ఇస్తామని మంత్రి సుభాష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మోదీ మంచివాడే... కానీ కఠినమైన వ్యక్తి: ట్రంప్

భారత ప్రధాని నరేంద్ర మోదీ చూడటానికి ఎంతో మంచి వ్యక్తిలా కనిపిస్తారని, కానీ ఆయన చాలా కఠినమైన వ్యక్తి అని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యానించారు. బుధవారం తన ఆసియా పర్యటనలో భాగంగా దక్షిణ కొరియాలో మాట్లాడిన ఆయన, భారత్‌తో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న వాణిజ్య ఒప్పందంపై త్వరలోనే సంతకాలు చేస్తామని ప్రకటించారు. ఇదే సందర్భంలో భారత్-పాకిస్థాన్ మధ్య యుద్ధాన్ని తానే ఆపానని, అందుకు మోదీ కఠిన వైఖరే కారణమని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

# నీట మునిగిన వరిచేలను పరిశీలించి రైతులను ఓదార్చి వారికి భరోసానిచ్చిన నల్లమిల్లి

**- రైతులకు నష్టపరిహారం ఇప్పించే విషయంలో ముఖ్యమంత్రితో మాట్లాడతానని హామీ**
**- పందలపాక, ఊలపల్లి, బలభద్రపురం గ్రామాలలో వరి పంట పొలాలను పరిశీలించిన ఎమ్మెల్యే**



నిజం చెపుతాం న్యూస్ బిక్కవోలు ప్రతినిధి అక్టోబర్ 29తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండల%శీ% పందలపాక,ఊలపల్లి,బలభద్రపురం గ్రామాలలో మొ%శీ%థా తుఫాను వలన కురిసిన భారీ వర్షాలకు నేల కోరిగి మొలకెత్తిన వరి పంట పొలాలను అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొ%శీ%థా తుఫాన్ కారణంగా రైతాంగం తీవ్రంగా నష్టపోయిందని. ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టిన కారణంగా అధికార యంత్రాంగం సన్నద్ధం అవ్వడం కారణంగా ప్రాణ,ఆస్తి నష్టం జరగకుండా కాపాడగలిగాంగానీ,వరి రైతులు అయితే తీవ్రంగా నష్టపోయారన్నారుమరోపక్క మినుము రైతులు కూడా తీవ్రంగా నష్టపోయారని, మినుము అయితే సంపూర్ణంగా పాడైపోయిందని,ఇవాళ వరి పంట కూడా ఇంకొక 15 రోజుల్లో కోతలు ప్రారంభమయ్యే నేపథ్యంలో ఈరోజు ప్రకృతి వైపరీత్య%శీ% రావడం వల్ల మొత్తం పంట అంతా నేలకొరిగిందని,నేలకు ఒరగడమే కాకుండా మొలకలు రావడం జరిగిందన్నారు,ఈ రోజుకే ఈ విధంగా మొక్క ఉంది అంటే రేపు, ఎల్లుండి కల్లా తోడుకున్న గింజలు ఉన్నాయో అవన్నీ కూడా మొలిచిపోయే పరిస్థితి ఉందని,ఈ పరిస్థితిలో రైతాంగం దీనిని ఏ విధంగానూ అమ్ముకోలేని పరిస్థితి వస్తుందని,తప్పనిసరిగా ప్రభుత్వం పూర్తిస్థాయిలో ఆదుకోవాల్సిన పరిస్థితి ఉందని, ముఖ్యంగా ఏదైతే ప్రభుత్వ నిబంధనలు ప్రకృతి విపత్తులకు సంబంధించిన నిబంధనలలో పడిపోయిన పంట చేలకు నష్ట పరిహారం కన్నా నీట మునిగిన పంట చేలకు మాత్రమే నష్టపరిహారం ఇవ్వాలని నిబంధనలను ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి పెద్ద మనసు చేసుకుని రైతాంగానికి సహకారం అందించాలని కోరారు. ఇవాళ ఇంత తీవ్రమైన తుఫాను ఎటువంటి ఆస్తి నష్టం, ప్రాణం నష్టం జరగకుండా ముందుకి వెళ్ళాము అంటే అది ముఖ్యమంత్రి చొరవేనని,అధికార యంత్రాంగాన్ని సంపూర్ణంగా సన్నద్ధం చేసి కూటమి నాయకులందరినీ సన్నద్ధం చేసి అందరూ క్షేత్రస్థాయిలో ఉండటం వల్ల ఇబ్బందికరమైన పరిస్థితి నుంచి సురక్షితంగా బయటపడ్డామని,అయినప్పటికీ ప్రకృతి వైపరీత్యం వల్ల నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాల్సినఅవసరంఉందన్నారురైతులకు సంపూర్ణ న్యాయం జరగడం కోసం క్షేత్రస్థాయిలో ఉన్న పరిస్థితులు సంపూర్ణంగా ప్రభుత్వానికి నివేదించమని అధికారులను కోరతా ఉన్నామని,తప్పనిసరిగా మేమందరం ముఖ్యమంత్రి దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లి రైతుకు న్యాయం జరిగే వరకు మేమ%శీ%దరం ముఖ్యమంత్రికీ వినిపిస్తామని ఈ సందర్భంగా తెలియచేసిజేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు,బిక్కవోలు మండలం కూటమి నాయకులు, పందలపాక, ఊలపల్లి, బలభద్రపురం గ్రామాల కూటమి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# తుఫాను కారణంగా వరిచేన్లకు భారీ నష్టం - పొలాలను పరిశీలించిన మాజీ మంత్రి వేణు ,మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి

**- బిక్కవోలు మండలం పందలపాక గ్రామంలో తుఫాను ప్రభావంతో వరిచేన్లు నేలమట్టం**
**- సుమారు 80 శాతం వరిచేన్లు పూర్తిగా దెబ్బతిన్నాయి.**
**- ప్రభుత్వం వెంటనే కౌలు రైతులను ఆదుకోవాలని డిమాండ్**



నిజం చెపుతాం న్యూస్ బిక్కవోలు ప్రతినిధి అక్టోబర్ 29 తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం పందలపాక గ్రామంలో తుఫాను కారణంగా నష్టపోయిన వరిచేన్లకు మాజీ మంత్రి చెల్లుబోయిన వేణు గోపాలకృష్ణ , డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తుఫాను ప్రభావంతో వరిచేన్లు నేలమట్టం అయ్యాయని,సుమారు 80 శాతం వరిచేన్లు పూర్తిగా దెబ్బతిన్నాయని,రైతులు భారీ నష్టాన్ని చవిచూశారాని,ముఖ్యంగా కౌలు రైతులుతీవ్రఇబ్బందులనుఎదుర్కొంటున్నారాని,గత వైయస్ఆర్సీపీ ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలో అమలైన 'రైతు భరోసా' కార్యక్రమం ద్వారా ప్రభుత్వం పంట నష్టాన్ని భరిస్తూ,ఇన్సూరెన్స్ రిజిస్ట్రేషన్ (క్రాప్ బుకింగ్)ను సక్రమంగా నిర్వహించేదని తెలిపారు, ప్రస్తుత పరిస్థితుల్లో పంటల నష్టం కారణంగా అప్పుల ఊబిలో పడిన రైతులు కూడా ఉన్నారాని,ప్రభుత్వం వెంటనే స్పందించి,కౌలు రైతుల పంట నష్టానికి తగిన పరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలని,రైతులకు భరోసా కల్పించడం,ఇన్సూరెన్స్ సాయం సమర్థవంతంగా అందించడం తక్షణ అవసరమని,రైతుల కష్టాలను తగ్గించేందుకు,ఆర్థిక నష్టాన్ని నియంత్రించేందుకు ప్రభుత్వం ప్రాథమిక చర్యలు చేపట్టాలని తూర్పుగోదావరి జిల్లా వైయస్ఆర్సీపీ అధ్యక్షులు, మాజీ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణు గోపాలకృష్ణ ,అనపర్తి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సబ్బెళ్ళ కృష్ణారెడ్డి (అనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్,తూర్పుగోదావరి జిల్లా వైయస్ఆర్సీపీ అధికార ప్రతినిధి), సత్తి హరిప్రసాద్ రెడ్డి(గ్రామ శాఖ అధ్యక్షులు),పోతుల వరప్రసాద్ రెడ్డి (బుజ్జి)(బిక్కవోలు మండల వైయస్ఆర్సీపీ కన్వీనర్),బొడ్డు ముత్యాలరావు (వైయస్ఆర్సీపీ రాష్ట్ర బూత్ కమిటీ సెక్రటరీ),రొంగల అప్పాజీ(అనపర్తి నియోజకవర్గ వైయస్ఆర్సీపీ ప్రచార కమిటీ అధ్యక్షులు),లపతి సత్యనారాయణ(మాజీ జడ్పీటీసీ), తదితర వైయస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

# మొంథా తుఫాను ప్రభావిత ప్రాంత ప్రజలు సకాలంలో నిత్యావసర సరుకుల పంపిణీ

**- నష్టం అంచనాల ప్రక్రియ ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశాలు**



కాకినాడ, అక్టోబర్ 29 (నిజం ప్రతినిధి)మొంథా తుఫాను ప్రభావిత ప్రాంత ప్రజలు సకాలంలో నిత్యావసర సరుకుల పంపిణీ చేయడంతో పాటు నష్టం అంచనాల ప్రక్రియ ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ షణ్మోహన్ కాకినాడ తన క్యాంపు కార్యాలయం నుంచి రెవెన్యూ, వ్యవసాయం, మత్స్య, పౌరసరఫరాలు, చేనేత శాఖల అధికారులతో జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. తుఫాను ప్రభావిత ప్రాంత ప్రజలకు నిత్యావసర సరుకుల పంపిణీ, పునరావాస కేంద్రాల్లోని కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేయడం, తుఫాను నష్ట గణన ప్రక్రియకు చేపట్టాల్సిన చర్యలపై ఆయన చర్చించి, అధికారులకు దిశా నిర్దేశనం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ..తుఫాను బాధితులకు సకాలంలో నిత్యావసర సరుకుల పంపిణీ చేయాలన్నారు. ఈ నేపథ్యంలో జిల్లాలో మొంథా తుఫాను ప్రభావిత ప్రాంతాల్లోని ప్రజలకు రోజువారీ నిత్యావసరాలను ఉచితంగా పంపిణీ చేసేందుకు అవసరమైన చర్యలు వెంటనే చేపట్టాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పునరావాస కేంద్రాల్లోని ప్రతి కుటుంబానికి రూ. 3వేలు చొప్పున ఆర్థిక సహాయం అందజేయాలన్నారు. ప్రతి బాధిత కుటుంబానికి 25 కేజీల బియ్యం (మత్స్యకారులకు 50 కేజీల బియ్యం), 1కిలో పప్పు, 1లీటరు వంట నూనె, 1కిలో ఉల్లిపాయలు, 1కిలో బంగాళాదుంపలు, 1కిలో చక్కెర అందజేయాలని ఆయన తెలిపారు. అదేవిధంగా తుఫాను నష్ట గణన ప్రక్రియ చేపట్టాలన్నారు. ఇందుకు సంబంధిత శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి నివేదికలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను సూచించారు. మొంథా తుఫాను తీరం దాటినప్పటికీ బుధవారం దాని ప్రభావం ఉంటుందని ప్రజలు అప్రమత్తంగా ఇంటి వద్ద సురక్షితంగా ఉండాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. జూమ్ కాన్ఫరెన్స్ లో డీఆర్వో వెంకటరావు, వ్యవసాయ, మత్స్య శాఖ అధికారులు ఎస్.విజయ్ కుమార్, పి.కృష్ణారావు, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ ఎం.దేవులా నాయక్, డీఎస్వో ప్రసాద్ రావు, కాకినాడ, పెద్దాపురం ఆర్డీవోలు ఎస్ మల్లి బాబు, కె.శ్రీరమణి, పాడా పీడీ చైత్ర వర్షిణి ఎస్బీ డీఎస్పీ సత్యనారాయణ, చేనేత శాఖ ఏడీ పెద్దిరాజు తదితరులు పాల్గొన్నారు.

# తుఫాన్ పునరావాస కేంద్రాలను పర్యవేక్షించిన డీపీఓ

కాకినాడ రూరల్, అక్టోబర్ 29 (నిజం ప్రతినిధి): కాకినాడ రూరల్ మండలం తూరంగి గ్రామంలో రాజుల తూరంగి జిల్లా పరిషత్ హైస్కూలు, పగడాలపేట జిల్లా పరిషత్ హైస్కూల్లో ఏర్పాటుచేసిన తుఫాను పునరావాస కేంద్రాలను బుధవారం కాకినాడ జిల్లా పంచాయితీ అధికారి వి. రవికుమార్ సందర్శించారు. సెంటర్లలో ఉన్న తుఫాను బాధితులకు ఉదయం టిఫిన్ 300 మందికి మధ్యాహ్నము, రాత్రి భోజనాలు, 700 మందికి వసతులు ఏర్పాటు చేయడం జరిగిందని, సెంటర్లో ఉన్న వారికి ఏ ఇబ్బందులు లేకుండా చూడాలని సంబంధిత అధికారులకు సూచనలు జారీ చేశారు. తుఫాను ప్రభావం ఇంకా 24 గంటలు ఉంటుందని అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎండిఓ పి.సతీష్, సత్యారెడ్డి,డిప్యుటీ ఎంపీడీవోలు శ్రీరామ్, ఐ. శ్రీనివాస్, ఆర్ డబ్ల్యూస్ జేఈ. మారుతి రామ్ , ఏపీవో ఎం .గణేష్ , పంచాయతీ కార్యదర్శులు నాగఫణి బాబు, టి. సత్యనారాయణ , ఎం. నాగేశ్వరరావు, ఎం. శివ , వీఆర్వో శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి పితాని వెంకట రాము తదితరులు పాల్గొన్నారు.

# ఆల్ ఇండియా బాడ్మింటన్ పోటీల్లో బ్రాంజ్ మెడల్ సాధించిన మోడరన్ విద్యార్థి అభిషేక్




ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)చల్లా శ్రీనివాస్.. జిల్లా బ్యూరో.. అక్టోబర్ 29..నిజం చెపుతాం న్యూస్...యోనెక్స్ - సన్ రైజ్ ఆల్ ఇండియా జూనియర్ ర్యాంకింగ్ బాడ్మింటన్ టోర్నమెంట్ -2025 లో భాగంగా తమిళనాడు బాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మధురైలో జరిగిన బాడ్మింటన్ పోటీల్లో రామచంద్రపురం మోడరన్ జూనియర్ కాలేజీ విద్యార్థి బోను అభిషేక్ డబుల్స్ కేటగిరిలో ఆల్ ఇండియా అండర్ 19 విభాగంలో బ్రాంజ్ మెడల్ సాధించినట్లు మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి.వి. రావు తెలిపారు. ఈ సందర్భంగా జి. వి. రావు మాట్లాడుతూ..... పాల్గొన్న ప్రతీ టోర్నమెంట్ లో అభిషేక్ విజేతగా నిలుస్తుండటం మోడరన్ విద్యా సంస్థలకే కాక, రామచంద్రపురం పట్టణానికే గర్వకారణం అన్నారు. అభిషేక్ భవిష్యత్తులో మరింత రాణించి జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారుడిగా మంచి గుర్తింపు తెచ్చుకోవడం తథ్యమని రావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా అభిషేక్ ను అకాడమిక్ డైరెక్టర్ కె. సాయిరాం చౌదరి, మోడరన్ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ సి. హెచ్.రాజేష్,వైస్ ప్రిన్సిపాల్ పి.ఎస్. ప్రకాష్, అకాడమిక్ అడ్వైజర్ సి. హెచ్. శ్రీనివాస్, మోడరన్ స్టాఫ్ అభినందించారు.

# ఖరీఫ్ పంట నష్టాన్ని సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్తా-మంత్రి సుభాష్



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం) చల్లా శ్రీనివాస్. జిల్లా బ్యూరో..అక్టోబర్ 29 నిజం చెపుతాం న్యూస్... అన్నదాతలను ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ చిత్తశుద్ధితో ఉందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలు, గాలివానలు, తుఫాన్ కారణంగా రామచంద్రపురం నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో నీట మునిగి, నేలమట్టమైన గ్రామాల్లో కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి విస్తృతంగా పర్యటించారు. నియోజకవర్గంలోని ఓదూరు, చేదువాడ, తర్లంపూడి, శీల గ్రామాల్లో పంట పొలాలను మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ రైతులతో మాట్లాడి ధైర్యం చెప్పారు. నియోజకవర్గంలో సుమారు 51 వేల 800 ఎకరాల్లో ఖరీఫ్ సాగవుతుందని, భారీ వర్షాలు, తుఫాను తాకిడికి 80 శాతం మేర పంట పొలాలు నేలమట్టం అయ్యాయని అన్నారు. పంట నష్టం వివరాలను ఒక సమగ్ర నివేదిక అందజేయాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. అధైర్య పడవద్దు.. కూటమి ప్రభుత్వం మీకు అన్నివేళలా అండగా ఉంటుందని రైతులకు భరోసా ఇచ్చారు. అనంతరం మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ రామచంద్రపురం, కె. గంగవరం, కాజులూరు మండలాల్లో మొత్తం 51 వేల 800 ఎకరాల్లో ఖరీఫ్ పంటలు సాగులో ఉన్నాయని, అందులో సుమారు 41 వేల ఎకరాల్లో పంటలు నేలమట్టం అయినట్టు గుర్తించామన్నారు. ప్రస్తుతం పంటలు గింజ గట్టిపడే దశ నుండి పాలు నిండే దశలో ఉన్నాయన్నారు. పంటలు చేతికొచ్చే దశలో తుఫాన్, అకాల వర్షాల కారణంగా పంటలు నేలకొరిగి రైతాంగం ఆందోళన చెందుతున్నారని అన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పంటల పరిశీలనలు చేసి నష్టపోయిన రైతులకు అవసరమైన సహాయక చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశామన్నారు. అన్నదాతలు కలత చెందవద్దని, రైతులు నష్టపోకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు. కూటమి పార్టీ నాయకులు వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతుల పక్షపాతిగా ఉండి అన్నివేళలా ఆదుకుంటుందని , అన్నదాతలు ఆందోళన చెందవద్దని అన్నారు. మంత్రి సుభాస్ పంట నష్టాలను సీఎం దృష్టికి తీసుకెళ్లి తగు న్యాయం జరిగేలా చూస్తారని పేర్కొన్నారు. మంత్రి సుభాష్ వెంట కాజులూరు తహసిల్దార్ ఠాగూర్, వ్యవసాయ శాఖ అధికారి వి అశోక్, పలువురు అధికారులు, కూటమి పార్టీ నాయకులు తదితరులున్నారు.

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి







**- అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్ ఖీమ్యు నాయక్**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో అక్టోబర్ 29 (నిజం చెపుతాం)వనపర్తి జిల్లాలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించాలని అదనపు కలెక్టర్ ఎన్. ఖీమ్యా నాయక్ మార్క్ ఫెడ్ అధికారిని ఆదేశించారు. వనపర్తి జిల్లాలో 10958 ఎకరాలలో రైతులు మొక్కజొన్న పంట సాగు చేయడం జరిగిందని, ఇప్పటికే మొక్కజొన్న హార్వెస్టింగ్ ప్రారంభమైనందున రైతులకు ఇబ్బందులు కాకుండా వెంటనే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం క్వింటాలుకు రూ. 2400 మద్దతు ధర ప్రకటించిందని, మద్దతు ధరకు ఏమాత్రం తగ్గకుండా రైతులు తమ పంటను లాభసాటిగా అమ్ముకోవాలని సూచించారు. జిల్లాలో సహకార సంఘాల ద్వారా చిట్యాల, గోపాల్పేట, చిన్నంబావి లలో ఒక్కోక్కటి చొప్పున (3) మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. మొక్కజొన్న తేమ 14 శాతానికి మించకుండ కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. వనపర్తి జిల్లాలో 10958 ఎకరాల్లో మొక్క జొన్న పంట సాగు చేయగా దాదాపు 2,73,800 క్వింటాళ్లు దిగుబడి అయి కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశం ఉందని చెప్పారు. అత్యధికంగా చిన్నంబావి మండలంలో 7492 ఎకరాల్లో మొక్క జొన్న పంట సాగు చేయడం జరిగిందన్నారు. పంట అమ్మడంలో ఏమైనా ఇబ్బందులు ఏర్పడితే మార్క్ ఫెడ్ అధికారి చంద్రమౌళి కాంటాక్ట్ నెంబర్ 9989804756 కు సంప్రదించాలని సూచించారు. జిల్లా వ్యవసాయ అధికారి ఆంజనేయులు, మార్క్ ఫెడ్ అధికారి చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో అక్టోబర్ 29 (నిజం చెపుతాం)వనపర్తి జిల్లాలో మొంథా తుఫాన్ దృష్ట్యా ఎడతెరపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా వాగులు, వంకలు, చెరువులు పొంగిపొర్లుతున్న నేపథ్యంలో ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ శ్రీ రావుల గిరిధర్, ఐపీఎస్ అన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... ప్రజలు వాగులు, వంకలు దాటే ప్రయత్నం చేయకూడదని, చేపల వేట లేదా నీటిలో ఆటల వంటి ప్రమాదకర చర్యలకు పాల్పడవద్దని హెచ్చరించారు. వర్షాల ప్రభావంతో రహదారులు దెబ్బతినే అవకాశాలు ఉన్నందున అత్యవసరం తప్ప బయటకు రాకూడదని సూచించారు. ంవాగులు చెరువులు కుంటలు వర్షపు నీటితో నిండిన క్రమంలో తల్లిదండ్రులు తమ పిల్లలను కుటుంబ సభ్యులను వాగులు చెరువులు కుంటలను తిలకించేందుకు ఎవరు వెళ్లవద్దని సూచించారు.రైతులు తమ పశువులను, వ్యవసాయ పరికరాలను సురక్షిత ప్రదేశాలకు తరలించాలని, పిల్లలు, వృద్ధులు నీటి ముంపు ప్రాంతాల్లోకి వెళ్లకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే డయల్ 100, వనపర్తి జిల్లా పోలీసు కంట్రోల్ రూమ్ వాట్సాప్ నెంబర్ 6303923200 కు సమాచారం అందించినచొ తక్షణ సహాయక రక్షణ చర్యలకు వర్షాల సమయంలో ప్రజల రక్షణ కోసం వనపర్తి జిల్లా పోలీసులు సిద్ధంగా ఉన్నారని జిల్లా ఎస్పీ ఒక ప్రకటనలో తెలిపారు. "ప్రజల భద్రతకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలి. జీవన రక్షణకే ప్రాధాన్యత ఇవ్వండి, రిస్క్ తీసుకోవద్దు," అని జిల్లా ఎస్పీ గారు అన్నారు.

# రోగులకు డెంగ్యూ పరీక్షలు కొనసాగించాలి





**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో అక్టోబర్ 29 (నిజం చెపుతాం)బుధవారం గోపాల్పేట మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. రోగులకు అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించి, అటెండెన్స్ వివరాలను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆస్పత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. జిల్లాలో వర్షాల ప్రభావం ఇంకా కొనసాగుతున్న నేపథ్యంలో ఆస్పత్రికి వచ్చే రోగులకు డెంగ్యూ పరీక్షలు కొనసాగించాలని ఆదేశించారు. అదేవిధంగా మలేరియా, డెంగ్యూ కు సంబంధించిన మందులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ పరిధిలో రూపొందించిన హెల్త్ యాప్ లో టీబీ స్క్రీనింగ్, డయాబెటిస్ స్క్రీనింగ్ కు సంబంధించిన రిపోర్టులను అప్లోడ్ చేయాలని ఈ విషయంలో అలసత్వం ప్రదర్శించవద్దని కలెక్టర్ ఆదేశించారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీనివాసులు, ప్రోగ్రామ్ ఆఫీసర్ సాయినాథ్ రెడ్డి, వైద్యాధికారులు పరిమళ ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం..



**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి,**
**- ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో అక్టోబర్ 29 (నిజం చెపుతాం) బుధవారం చిట్యాల మార్కెట్ యార్డ్ లో జిల్లా కలెక్టర్ ఎమ్మెల్యే మేఘా రెడ్డితో కలిసి ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఆ వెంటనే వరి ధాన్యం సంచిని తూకం చేసి ధాన్యం కొనుగోళ్లను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, ప్రభుత్వం ఏర్పాటుచేసిన వరి కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర లభిస్తుందని అన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ఎమ్మెల్యే తెలియజేశారు. ప్రభుత్వం సన్న రకాలకు రూ. 500 బోనస్ ఇస్తుందని చెప్పారు. కాబట్టి రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే తమ వరి ధాన్యాన్ని విక్రయించాలని ఎమ్మెల్యే తెలియజేశారు.కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. వరి ధాన్యం విక్రయించడానికి కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు నిర్వాహకులు సహకరించాలని సూచించారు. రైతులు పంట తెచ్చిన రోజు రిజిస్టర్లలో ఏ రోజు తెచ్చారు, తెచ్చినప్పుడు ఎంత తేమశాతం ఉంది అనే వివరాలను నమోదు చేసుకుని, సీరియల్ నెంబర్ల వారీగా కొనుగోలు చేసి పంపించాలన్నారు. బరువు కొల్చే యంత్రాలు, తేమ యంత్రాలు అందుబాటులో ఉంచుకొని ఎప్పటికప్పుడు ధాన్యాన్ని కొనుగోలు ప్రక్రియ నిర్వహించాలన్నారు. రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన పంటలను దళారులకు అమ్మి నష్టపోవద్దని సూచించారు. వాతావరణ పరిస్థితులు ఎప్పుడు ఎలా ఉంటుందో తెలియడం లేదని కావున కొనుగోలు కేంద్రాల వద్ద టార్పాలిన్లను అందుబాటులో ఉంచుకోవాలని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు సూచించారు.అనంతరం కలెక్టర్, ఎమ్మెల్యే అక్కడే ఉన్న వరి ధాన్యం ఆరబెట్టే యంత్రాన్ని పరిశీలించి దానికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులు, కొనుగోలు కేంద్రం నిర్వాహకులు ఎమ్మెల్యే, కలెక్టర్ ని షాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో అదనకు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, డి ఆర్ డి ఓ ఉమాదేవి, మార్కెటింగ్ అధికారి స్వరన్ సింగ్, నాయకులు, ప్రజా ప్రతినిధులు,

# అన్నదాతకు గుండె కోత...!!

- పంట చేతికొచ్చే దశలో వర్షార్పణం
- కోదాడ నియోజకవర్గం లో వేలాది ఎకరాలు నీటి మునక
- మరో రెండు రోజులు తుఫాను
- టే టే మరింత నష్టం
- నష్టపరిహారం చెల్లించాలని రైతన్నల వేడుకోలు

నడిగూడెం మండలంలో నీట మునిగిన వరి పంట





చిలుకూరు మండలంలో నేలకొరిగిన వరి పంట

**కోదాడ,అక్టోబర్29,(నిజం చెపుతాం)**

ముంతా తుఫానుతో ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షానికి కోదాడ నియోజకవర్గంలో పక్షం రోజుల్లో చేతికొచ్చే దశలో ఉన్న వరి పంట నీట మునిగింది.... దీంతో ఎకరాకు 20వేలకు పైగా పెట్టుబడి పెట్టి పంట ఇంటికొచ్చే తరుణంలో మాయదారి తుఫాను తో వరి పంట మునిగి రైతులుగోడున వి ల పిస్తున్నారు.. దీంతోపాటు బలంగా వీచిన గాలులతో అక్కడక్కడ చెట్లు నేలకో రిగాయి... లోతట్టు కాలనీలు కొన్ని జలమయమయ్యాయి... పంట నష్టం అంచనా వేసి పరిహారం చెల్లించాలని రైతులతోపాటు మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్



మునగాల మండలం కోదండరాంపురంలో బలంగా వీచిన గాలికి విరిగిపడ్డ చెట్టుకొమ్మలు

ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. : ముంతా తుఫాను ప్రభావంతో కోదాడ నియోజకవర్గం లోని కోదాడ అనంతగిరి మునగాల నడిగూడెం మోతే చిలుకూరు మండలాల్లో వేలాది ఎకరాల పంట నీట మునిగింది.. మరో 15 రోజుల్లో వరి కోత కొచ్చే పరిస్థితి... ఈ లోగా తుఫాను ప్రభావంతో మంగళవారం అర్ధరాత్రి నుంచి కురిసిన భారీ వర్షానికి వరి పంట నీట మునిగింది... మునుగుతున్న పంటను రైతులు రక్షించుకోలేని పరిస్థితులో నిస్తేజంగా చూడడం తప్ప ఏమి చేయలేకపోయారు... తెల్లవారి మునిగిన పంటను చూసి బోరును విలపిస్తున్నారు... ఎకరాకు 20వేలకు పైగా పెట్టుబడి పెట్టి ఎరువులు వేసి పురుగుమందులు పిచికారి కొట్టి రక్షించుకున్న పంట నీట మునగడంతో నెత్తి నోరు బాదుకుంటున్నారు.. దీంతోపాటు నియోజకవర్గంలోని బలంగా వీచిన గాలులతో అక్కడక్కడ చెట్లు నేలమట్టమయ్యాయి... ఇక కోదాడ పట్టణంలో శ్రీమన్నారాయణ కాలనీ లోతట్టు ప్రాంతంలో వరద నీరు చేరింది... వరద నీటిని ఇళ్లలోకి రాకుండా మున్సిపల్ సిబ్బంది చర్యలు తీసుకుంటున్నారు....

### గతేడాది జరిగిన పంట నష్టానికి ఇప్పటికీ అందని పరిహారం...

గత సంవత్సరం కురిసిన కుంభవృష్టి కి కోదాడ నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో వేలాది ఎకరాల పంట నష్టం జరిగింది.. దీంతోపాటు నడిగూడెం పరిధిలోని సాగర్ కాలువ గండిపడి కట్ట తెగటంతో ఆ మండలం తో పాటు అనంతగిరి మండలానికి చెందిన 500 ల ఎకరాల అంటనీట మునిగింది... ప్రభుత్వం పంట నష్టాన్ని అంచనా వేసి పరిహారం చెల్లిస్తామని ధోఖా చేసి. నామమాత్రం గా కొందరికి పరిహారం చెల్లించి చేతులు దులుపుకున్న సంగతి తెలిసిందే... రైతు సంఘాలు పలుమార్లు ఆర్డీవో ఎంఆర్ఓ కార్యాలయల ఎదుట ధర్నా లు చేసినప్పటికీప్రభుత్వ నుంచి నయా పైసా అందలేదని రైతులు వాపోతున్నారు

### ఈసారైనా పంట నష్టం చెల్లించాలి.. కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్..




.గతేడాది కురిసిన కురిసిన భారీ వర్షానికి నియోజకవర్గంలో నష్టపోయిన వేలాది ఎకరాల పంటకు కాంగ్రెస్ ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించలేదు.. దీంతోపాటు నడిగూడెం మండలంలో సాగర్ కాలవ తెగి నడిగూడెం అనంతగిరి మండలాల్లో వందల ఎకరాల్లో పంట నష్టం జరిగినప్పటికీ ఇప్పటికీ నష్టపరిహారం చెల్లించలేదు... ఈసారైనా పంట నష్టం అంచనా వేసి పరిహారం చెల్లించకపోతే తమ పార్టీ ఆధ్వర్యంలో రైతులతో కలిసి ఆందోళనచేస్తాంతుఫాను వల్ల పంట నష్టపోయిన రైతులను వెంటనే ఆదుకోవాలని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రైతులకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలన్నారు. నియోజకవర్గంలో ఎంత పంట నష్టం జరిగిందో వెంటనే అధికారులు వివరాలను నమోదు చేయాలని కోరారు..



మునగాల మండలం కలకోవలో తుఫానుకు నీట మునిగిన పంటను చేతిలోకి తీసుకొని బోరున విలపిస్తున్న రైతు



మునగాల మండలం కలకోవలో తుఫానుకు నీట మునిగిన పంటను చేతిలోకి తీసుకొని బోరున విలపిస్తున్న రైతు



కోదాడ పట్టణంలో శ్రీమన్నారాయణ కాలనీ లోతట్టు ప్రాంతంలో వరద నీటిని పరిశీలిస్తున్న మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్ యాదవ్

# బాల్య వివాహాలు అరికట్టేందుకు మహిళా సంఘాలతో అవగాహన సదస్సు

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో అక్టోబర్ 29 (నిజం చెపుతాం)బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఐ. కె.పి. కొనుగోలు కేంద్రాలు ప్రారంభించేందుకు అవసరమైన తూకం యంత్రాలు తేమ కొలిచే యంత్రాలు, టార్పాలిన్ లు తదితర పరికరాలను మార్కెటింగ్ శాఖ నుండి తీసుకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రంలో ఇప్పటికే శిక్షణ పొందిన సిబ్బంది ఖచ్చితంగా ఉండాలని అలా కాకుండా శిక్షణ పొందని వ్యక్తిని పెట్టీ కొనుగోలు చేస్తే సంబంధిత ఎ .పి.యం పైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ధాన్యం సేకరణ విషయంలో రాజీ పడవద్దని, నియమ నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని సేకరించాలని, అందుకు రైతులకు సైతం తేమ, తాలు విషయంలో అవగాహన కల్పించాలని సూచించారు.జిల్లాలో బాల్య వివాహాలు జరగకుండా అరికట్టడానికి నవంబర్ 14న అన్ని మండల కేంద్రాల్లో మహిళా సంఘాల సభ్యులతో, గ్రామ పెద్దలు, కుల పెద్దలతో అవగాహన కార్యక్రమం చేపట్టాలని, బాల్య వివాహం వల్ల



జరిగే అనర్థాలను ప్రజలకు వివరించాలని సూచించారు.ఎక్కడైనా బాల్య వివాహం జరిగే అవకాశం ఉంటే వెంటనే 1098 టోల్ ఫ్రీ నెంబరు కు సమాచారం ఇచ్చే విధంగా అవగాహన కల్పించాలన్నారు. విద్యాలయాల నుండి మధ్యలోనే చదువు మానేసిన అమ్మాయిల జాబితా ఇవ్వడం జరిగిందని, జాబితా ప్రకారం ఇళ్లకు వెళ్ళి అమ్మాయి, వారి తల్లిదండ్రులతో మాట్లాడి తిరిగి విద్యాలయాల్లో చేర్పించే విధంగా చర్యలు తీసుకోవాలని ఎ.పి.యం లను ఆదేశించారు.మహిళలకు స్వయం ఉపాధి కల్పించేందుకు ప్రతి మండలం నుండి స్వయం సహాయక సభ్యులకు కనీసం ఒక యూనిట్ నెలకొల్పే విధంగా




ఎ.పి.యం లు బాధ్యత తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా జిల్లాలోని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఇళ్లు కట్టుకోడానికి మహిళా సంఘాల ద్వారా రుణాలు మంజూరు చేయించాలని తద్వారా వారు అధిక వడ్డీకి రుణాలు తీసుకోకుండా తక్కువ వడ్డీతో బ్యాంకు రుణాలు పొంది ఇల్లు నిర్మించుకుంటారని తెలియజేశారు. ఎక్కడైనా బ్యాంకర్లతో సమస్యలు ఉంటే సంప్రదింపుల ద్వారా పరిష్కరించుకోవాలని సూచించారు.పి.డి. డిఆర్డిఓ ఉమాదేవి లీడ్ బ్యాంకు మేనేజర్ శివకుమార్ సహాయ లీడ్ బ్యాంక్ మేనేజర్ సాయి, డి.పి.యం లో, ఎ పి యం లు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల్లో కట్టెల ద్వారా వంట చేసే పద్ధతికి స్వస్తి

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో అక్టోబర్ 29 (నిజం చెపుతాం)బుధవారం కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ విద్యాశాఖ అధికారులతో పలు అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలల్లో కట్టెల ద్వారా వంట చేసే పద్ధతికి స్వస్తి చెప్పాలని, అన్ని పాఠశాలల్లో గ్యాస్ సిలిండర్ ద్వారానే మధ్యాహ్న భోజనానికి వంట చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇందుకోసం ఎల్పిజి కనెక్షన్ ప్రతి పాఠశాలలో తీసుకునే విధంగా విద్యాశాఖ అధికారులు చొరవ తీసుకోవాలన్నారు. రాబోయే నెల రోజుల్లో కనెక్షన్లు తీసుకునే ప్రక్రియ పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా, మండల విద్యాశాఖ అధికారులు, క్లస్టర్ హెడ్మాస్టర్లు ప్రభుత్వ పాఠశాలల్లో నిత్యం సందర్శనలు చేయాలన్నారు. పాఠశాలల విజిట్స్ కు సంబంధించి అక్టోబర్ నెలలో నిర్దేశించిన లక్ష్యాలను రాబోయే రెండు రోజుల్లో సాధించాలన్నారు. విద్యార్థులకు అపార్ ఐడి జనరేషన్ లో మెరుగుదల కనిపించిందని, ఇంకా వేగంగా అపార్ ఐడి జనరేషన్ ప్రక్రియ నిర్వహించి మొత్తం విద్యార్థులకి పూర్తి చేయాలన్నారు.ఇక గణితంలో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి వారు మెరుగుపడే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గణిత విషయానికి సంబంధించిన మార్కుల రిపోర్టులను ఎప్పటికప్పుడు నివేదించాలని కలెక్టర్ జిల్లా విద్యాశాఖ అధికారికి సూచించారు. అదేవిధంగా పాఠశాలల్లో విద్యార్థులకు హెల్త్ చెకప్స్ చేయించడమే కాకుండా అట్టి సమాచారాన్ని సంబంధిత పీఎం పోషన్ పర్ఫామెన్స్ పోర్టల్ లో అప్డేట్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థులు, సిబ్బందికి సంబంధించిన ఎఫ్ఆర్ ఎస్ అటెండెన్స్ సైతం మెరుగుపడే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ ఘని,



మండల విద్యాశాఖ అధికారులు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## బన్నీ ప్రాజెక్టులో చాన్స్!

స్టార్ హీరో అల్లు అర్జున్, డైరెక్టర్ అట్లీ కాంబినేషన్‌లో ఓ భారీ సైన్స్ ఫిక్షన్ యాక్షన్ ఎంటర్‌టైనర్ రాబోతున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతానికి 'ఏఏ22%శ%ఏ6' అనే వర్కింగ్ టైటిల్‌తో ప్రచారంలో ఉన్న ఈ సినిమాకు దాదాపు రూ.1000 కోట్ల భారీ బడ్జెట్ కేటాయించినట్లు సమాచారం. సన్ పిక్చ ర్స్ బ్యానర్‌పై కళానిధి మారన్ ఈ ప్రాజెక్ట్‌ను నిర్మిస్తున్నారు. ప్రస్తు త ముంబై షెడ్యూల్ పూర్తయిన తర్వాత టీమ్ లండన్, న్యూయార్క్, దుబాయ్, టోక్యో వంటి నగరాల్లో షూటింగ్ చేయనున్నట్టు సమాచారం.సోషియో మైథాలజీ ఫాంటసీతోపాటు సై-ఫై యాక్షన్ ఎలిమెంట్స్‌తో తెరకెక్కుతున్న ఈ సినిమాలో బాలీవుడ్ భామ దీపికా పడుకొణె హీరోయిన్‌గా మరోమారు యాక్షన్‌తో ఆకట్టుకోనుంది. కోలీవుడ్ స్టార్ విజయ్ సేతుపతి మరో కీలక పాత్రలో కనిపించబోతున్నారు. తాజాగా ఈ సినిమాలో స్టార్ బ్యూటీ మృణాల్ ఠాకూర్ నటిస్తున్నట్టు తెలుస్తోంది. సీతారామం, హాయ్ నాన్న వంటి చిత్రాలతో తెలుగు ప్రేక్షకుల మది దోచుకున్న ఈ భామ ఈ భారీ ప్రాజెక్ట్‌లో కీలక పాత్రలో కనిపించబోతోందట. ఆమె పాత్ర కథలో ప్రధాన మలుపు తిప్పే కీలక క్యారెక్టర్ అని సమాచారం.ఇక మృణాల్ సినిమాల విషయానికొస్తే.. ఈ భామ హీరోయిన్‌గా నటించిన 'డకాయిట్' విడుదలకు సిద్ధంగా ఉంది. అడివి శేష్ హీరోగా నటిస్తున్న ఈ చిత్రానికి ప్రముఖ సినిమాటోగ్రాఫర్ షనీల్ డియో దర్శకత్వంలో వహిస్తున్నారు. అన్నపూర్ణ స్టూడియోస్ సమర్పణలో సుప్రియ యార్లగడ్డ నిర్మిస్తున్న ఈ సినిమాకు సునీల్ నారంగ్ సహ నిర్మాత. ఈ సినిమా ట్రైలర్ మంగళవారం విడుదల కానుంది.



## మా ఇంటి బంగారం ప్రారంభం

స్టార్ హీరోయిన్ సమంత తన సొంత ప్రొడక్షన్ 'ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్' బ్యానర్‌పై రూపొందించిన తొలి సినిమా 'శుభం'తో ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చిన సంగతి తెలిసిందే. ఇప్పుడు మరో చిత్రాన్ని ప్రారంభించారామె. సమంత చాలా రోజుల క్రితం 'మా ఇంటి బంగారం' సినిమాను ప్రకటించిన విషయం విదితమే. ఆ చిత్రానికే ఇప్పుడు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సమంత, దిగంత్, గుల్షన్ దేవయ్య ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ సినిమాలో సీనియర్ నటి గౌతమి, మంజుష కీలక పాత్రల్లో కనిపించనున్నారు.ఈ చిత్రానికి సమంత, రాజ్ నిడుమోరు, హిమాంక్ దువ్వూరు నిర్మాతలు. 'ఓ బేబి' వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత సమంత, నందినిరెడ్డి కాంబోలో రూపొందుతున్న ఈ చిత్రానికి ఓం ప్రకాశ్ సినిమాటోగ్రఫీ అందిస్తుండగా, సంతోష్ నారాయణన్ సంగీతాన్ని సమకూర్చుతున్నారు. సీతా మీనన్, వసంత్ మరిన్‌గంటి కథ, స్క్రీన్‌ప్లే అందించగా ఉల్లాస్ హైదర్ ప్రొడక్షన్ డిజైనర్‌గా, ధర్మేంద్ర కాకరాల ఎడిటర్‌గా పనిచేస్తున్నారు. యాక్షన్ డ్రామాగా రూపుదిద్దుకోనున్న ఈ సినిమా షూటింగ్ ప్రారంభమైందని, మరిన్ని వివరాలను తెలిజేస్తామని మేకర్స్ తెలిపారు.



## డకాయిట్ వచ్చేది ఆ పండక్కే

అడివి శేష్ హీరోగా నటిస్తున్న సినిమా 'డకాయిట్'. ప్రేమ-ప్రతీకార కథనం నేపథ్యంలో రూపొందిన ఈ చిత్రా నికి షానియల్ డియో దర్శకత్వం వహిస్తున్నారు. బాలీవుడ్ దర్శక, నటుడు అనురాగ్ కశ్యప్ ఈ చిత్రంలో కీలక పాత్రలో కనిపించనున్నారు. ఆయ న నటిస్తున్న తొలి తెలుగు చిత్రం ఇదే కావడం విశేషం. మేకర్స్ తాజాగా ఈ మూవీ రిలీజ్ డేట్ అప్డేట్ ఇచ్చారు.ఉగాది పర్వది నం కానుకగా 2026, మార్చి 19న ఈ సినిమాను విడుదల చేయనున్నట్టు ప్రకటించారు. ఈ మేరకు విడుదల చేసిన రిలీజ్ డేట్ అనౌన్స్‌మెంట్ పోస్టర్‌లో అడివి శేష్, మృణాల్ ఠాకూర్ ఇంటెన్స్ లుక్స్ అదిరిపోయింది. అన్నపూర్ణ స్టూడియోస్ సమర్పణలో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి సుప్రియ యార్లగడ్డ నిర్మాత కాగా, సునీల్ నారంగ్ సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. భీమ్స్ సిసిరోలియో సంగీత దర్శకత్వం వహిస్తున్నారు.



## లేడీ ఓరియెంటెడ్ చిత్రంతో..

భాషతో సంబంధం లేకుండా వరుస చిత్రాల్లో కనిపిస్తూ ప్రేక్షకులను అలరిస్తోంది ఐశ్వర్య రాజేశ్. అటు స్టార్ హీరో ల సరసన ఆడిపాడుతూనే మహిళా ప్రాధాన్య కథలతో నూ మెప్పిస్తోంది. గతంలో తమిళ 'తిట్టం ఇరండు', తెలు గు 'డ్రైవర్ జమున' వంటి సినిమాలతో ప్రేక్షకులను థ్రిల్ చేసిన ఐశ్వర్య ఈ ఏడాది 'సంక్రాంతికి వస్తున్నాం'తో శుభారంభం చేసి, విక్టరీ వెంకటేశ్ సరసన కనిపించి నవ్వు లు పంచింది. ఇలా హిట్స్‌ను తన ఖాతాలో వేసుకుంటూ ఇండస్ట్రీలో దూసుకెలుతోంది. ఆ తర్వాత వచ్చిన అవకాశాల మాట అటుంచి తే.. తాజాగా ఈ భామ ఓ లక్కీ ఛాన్స్ కొట్టేసిందనే వార్త ఇప్పుడు నెట్టింట వైరల్‌గా మారింది. ఓ లేడీ ఓరియంటెడ్ చిత్రంలో ఐశ్వర్యరాజేశ్ లీడ్ రోల్ చేయనుందని టాక్. హారర్ మూవీ 'మసూద'తో బ్లాక్‌బస్టర్ హిట్ అందుకున్న సాయికిరణ్ దర్శకత్వంలో మహేశ్వర్‌రెడ్డి ఈ సినిమాను నిర్మించనున్నారని సమాచారం.